మా కలం.. మీ గళం..

# మన గళం

దిన పత్రిక

RNI : APTEL/ 2017/74310

పబ్లిషర్స్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఎడిటర్ : నంద కిషోర్ సంపుటి : 08 సంచిక : 60 శనివారం 02 - 08 - 2025 పేజీలు: 8 వెల: 4

## స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలి




3లో..

## రైతుకు నేరుగా రూ.20 వేలు ఇవ్వాలి

- చంద్రబాబు ఎన్నికల వేళ రైతుకు రూ20 వేలు ఇస్తామన్నారన్న షర్మిల
- ఇప్పుడు కేంద్రం నిధులతో ముడిపెడుతున్నారని విమర్శలు



మన గళం, అమరావతి : ఏపీలోని కూటమి ప్రభుత్వంపై రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. చంద్రబాబు ఇచ్చేది అన్నదాత సుఖీభవ కాదని, అన్నదాత దుఃఖీభవ అని విమర్శించారు. సూపర్ సిక్స్ హామీలు అందరికీ కాదని, కొందరికేనని ఆరోపించారు. ఏపీలో 76.07 లక్షల మంది రైతులుంటే... చంద్రబాబు సర్కారు ఎంపిక చేసింది కేవలం 47 లక్షల మందినే అని వెల్లడించారు. వడపోతల పేరుతో 30 లక్షల మంది రైతులకు టోకరా వేశారని షర్మిల మండిపడ్డారు. ఇప్పటికే గ్యాస్ సిలిండర్లు సగం

### చేనేతలకు కూటమి ప్రభుత్వం

## గుడ్ న్యూస్



మన గళం, అమరావతి : చేనేతలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గుడ్ న్యూస్ తెలిపింది. ఇవాళ(శుక్రవారం ఆగస్టు1) నుంచే ఉచిత విద్యుత్ అమలుకు ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. మగ్గాలకు 200 యూనిట్లు, మర మగ్గాలకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నట్లు ప్రకటించారు. నేతన్నల ఉచిత విద్యుత్‌కు రూ.125 కోట్ల వ్యయాన్ని ఏపీ ప్రభుత్వం ఖర్చు చేయనుంది. అయితే, 50 వేల మగ్గాలు, 15 వేల




### ఉప రాష్ట్రపతి ఎన్నిక

## షెడ్యూల్ విడుదల

- ఆగస్టు 7న నోటిఫికేషన్, 21న నామినేషన్‌కు చివరి తేదీ

మన గళం, న్యూఢిల్లీ : నూతన ఉపరాష్ట్రపతి ఎన్నికకు శుక్రవారం షెడ్యూల్ విడుదలైంది. ఈ మేరకు ఎన్నికల సంఘం షెడ్యూల్‌ను విడుదల చేసింది. సెప్టెంబర్ 9న నూతన ఉపరాష్ట్రపతి ఎన్నిక జరగనుంది. జగదీప్ ధన్‌ఖడ్ ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా చేయగా, దానిని రాష్ట్రపతి ఆమోదించడంతో నూతన ఉపరాష్ట్రపతి ఎన్నిక అనివార్యమైంది. ఆగస్టు 7న నోటిఫికేషన్ విడుదల, 21న నామినేషన్

2 లో..




### సచివాలయం నుంచే

# తొలిఅడుగు

- ప్లాస్టిక్ రహిత ఆంధ్రప్రదేశ్' దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం
- సచివాలయంలో ఇకపై వాటి వాడకం నిషేదం
- ప్లాస్టిక్‌కు అలవాటు.. కానీ ప్రత్యామాయం తప్పదు
- సచివాలయం నుంచే మొదటి అడుగు

2 లో..

మన గళం, అమరావతి : ప్లాస్టిక్ రహిత ఆంధ్రప్రదేశ్' దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సింపుల్ యూజ్ ప్లాస్టిక్‌ను నిషేధం చేందుకు మార్గదర్శకాలను రూపొందించింది. మొదటగా ఆంధ్రప్రదేశ్ పరిపాలన కేంద్రం రాష్ట్ర సచివాలయం నుంచే దీనికి తొలి అడుగుపడాలని నిర్ణయించింది. ఆ దిశగా కార్యాచరణను ప్రకటించింది. ఈనెల 10 నుంచి సచివాలయానికి వాటర్ బాటిళ్ల ప్రవేశాన్ని నిషేధిస్తుంది. బయట నుంచి వచ్చే వాహనాలను కూడా పూర్తిస్థాయిలో స్క్రీన్ చేసి వాటర్ బాటిల్ ఉంటే సెక్యూరిటీ సిబ్బంది వాటిని తీసేసుకుంటారు. వాటి స్థానంలో సచివాలయంలో ప్రతి ఉద్యోగికి ఒక రీ యూజబుల్ స్టీల్ వాటర్ బాటిల్‌ని ప్రభుత్వమే ఇవ్వాలని నిర్ణయించింది. అలాగే క్యాంటీన్ తో పాటు అన్ని ప్రాంతాల్లో ఈ స్టీల్ బాటిల్ని ఉంచబోతున్నారు. ఆగస్టు 15 నుంచి పూర్తిస్థాయిలో సచివాలయంలో ప్లాస్టిక్ బాటిల్ నిషేధం అమలు కాబోతోంది.

**- ప్లాస్టిక్‌కు అలవాటు.. కానీ ప్రత్యామాయం తప్పదు**

ప్రజలు ప్లాస్టిక్ వాడకానికి బాగా అలవాటుపడిపోయారు. చిన్న దుకాణాల నుంచీ, ఆఫీస్‌ల వరకూ ప్లాస్టిక్ లేనిదే పని జరగదన్న స్థితి. అయినా, దాని పర్యావరణ ప్రభావం దృష్టిలో ఉంచుకుని ఇప్పుడు క్రమంగా నిషేధించాలనే నిర్ణయం తీసుకుంది ప్రభుత్వం. ఒక్కసారిగా ఆపేయడమే కాదు. ప్రతీసారీ ప్రత్యామాయం చూపిస్తూ అలవాట్లను మార్చే ప్రయత్నం మొదలవుతోంది. ఈ ప్రక్రియ రాష్ట్ర సచివాలయం నుంచే మొదలుకానుంది.

**- సచివాలయం నుంచే మొదటి అడుగు**

ఈ ఆగస్టు 10 నుంచి ఏపీ సచివాలయంలో ప్లాస్టిక్ వాటర్ బాటిళ్లపై నిషేధం అమలులోకి రానుంది.

### 100 రోజుల్లో 12 మంది

## ఉగ్రవాదులు హతం



- 12 మంది ఉగ్రవాదుల్లో ఆరుగురు పాకిస్థాన్ ఉగ్రవాదులు

మన గళం, న్యూఢిల్లీ : పహల్గామ్ ఉగ్రదాడి జరిగి 100 రోజులు అవుతోంది. ఈ సమయంలో భారత భద్రతా బలగాలు 12 మంది ఉగ్రవాదులను మట్టుబెట్టాయి. పహల్గామ్ దాడి అనంతరం భద్రతా బలగాలు ఉగ్రవాద వ్యతిరేక కార్యకలాపాలను ముమ్మరం చేశాయి. వరుస ఆపరేషన్ల ద్వారా ఉగ్రవాదులను హతమారుస్తున్నాయి. ఈ 100 రోజుల్లో భద్రతా

2 లో..



### ఏసీబీ కోర్టులో ఎంపీ

## మిథున్ రెడ్డి రిక్వెస్ట్

మన గళం, అమరావతి : నేను ఎలాంటి స్కామ్ చేయలేదు.. ఏపీ లిక్కర్ స్కామ్ అనేది అక్రమ కేసు అని వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి అన్నారు. తాను దేశం విడిచి ఎక్కడికీ పారిపోనని.. బెయిల్ మంజూరు చేయాలని ఏసీబీ కోర్టును విజ్ఞప్తి చేశారు. ఏపీ లిక్కర్ స్కామ్‌లో అరెస్టయిన 12 మంది నిందితులను ఇవాళ విజయవాడ ఏసీబీ కోర్టులో హాజరుపరిచారు. ఈ కేసు విచారణ సందర్భంగా ' నేను మూడుసార్లు ఎంపీగా పనిచేశా.. ప్రస్తుతం సిట్టింగ్ ఎంపీగా ఉన్నాను.. నేను ఎలాంటి స్కాం చేయలేదు.' అని ఎంపీ మిథున్ రెడ్డి ఏసీబీ కోర్టు ముందు తెలిపారు. ఇది అక్రమ కేసు అని పేర్కొన్నారు. తనకు బెయిల్ ఇవ్వాలని కోరారు. కాగా, ఏపీ లిక్కర్ స్కాంలో ఇప్పటివరకు 12 మంది

2 లో..

### అన్నా నువ్వే మమ్మల్ని

## కాపాడాలి



- సైబర్ ముఠా చేతుల్లో తెలుగు యువకులు
- డిప్యూటీ సీఎం పవన్‌కు విజ్ఞప్తి

మన గళం, అమరావతి : ఉద్యోగాల కోసం థాయ్‌లాండ్ వెళ్లిన తెలుగు యువకులకు ఊహించని షాక్ తగిలింది. సైబర్ నేరగాళ్లు వారిని నమ్మించి మోసం చేశారు. ఉద్యోగాలంటూ తీసుకెళ్లి సైబర్ నేరాలకు పాల్పడాలంటూ వేధిస్తున్నారు. వారి ఆదేశాలను తిరస్కరించినా, ఎదురు ప్రశ్నించినా చిత్రహింసలకు గురి చేస్తున్నారు. రోజుకు 16 నుంచి 20 గంటలపాటు పని చేయాలని

2 లో..



### అనంతపురం వసతి గృహంలో

## ఫుడ్ పాయిజన్

- ఆసుపత్రిలో చేరిన 150 విద్యార్థులు
- పలువురి పరిస్థితి ఆందోళనకరం

మన గళం, అనంతపురం : అనంతపురం సెంట్రల్ యూనివర్సిటీలోని వసతి గృహంలో ఫుడ్ పాయిజన్ కారణంగా విద్యార్థులు తీవ్ర అనారోగ్యం పాలయ్యారు. గురువారం రాత్రి ఆహారం కలుషితం కావడంతో.. దాదాపు 150 మందికిపైగా విద్యార్థులకు వాంతులు, విరోచనాలయ్యాయి. దీంతో యూనివర్సిటీ సిబ్బంది.. వారిని హుటాహుటిన ఆసుపత్రికి తరలించి.. చికిత్స అందిస్తుంది. అయితే యూనివర్సిటీలోని కళాశాల యాజమాన్యం ఈ విషయాన్ని గోప్యంగా ఉంచింది. కానీ ఈ విషయం బయటకు

## అమెరికాకు కోలుకోలేని దెబ్బ

- F-35 యుద్ధ విమానాలను కొనుగోలుకు భారత్ నిరాకరణ





మన గళం, ఇంటర్నెట్ డెస్క్: భారత్‌పై అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ టారిఫ్‌ల పిడుగు వేశారు. పాతిక శాతం సుంకాలను విధిస్తున్నట్లు ప్రకటించారు. దీనికి అనేక కారణాలు చెబుతున్నా.. అక్కసుతోనే ఈ టారిఫ్‌లు వేశారన్నది సుస్పష్టం. బ్రిక్స్‌లో భాగమైనందుకు, రష్యా ఆయిల్ కొంటున్నందుకు, తమ వస్తువులపై ఎక్కువ పన్నులు వేస్తున్నందుకు ఇలా అనేక విషయాలను మనసులో పెట్టుకుని ట్రంప్ భారత్‌పై పిడుగు లాంటి టారిఫ్‌ను సంధించారు. ఇది ప్యూర్ మైండ్‌గేమ్‌తో తీసుకున్న డెసిషన్. దీంతో భారత్‌లో పొలిటికల్ దుమారం కూడా చెలరేగింది. ఈ క్రమంలోనే వాణిజ్య ఒప్పందం గురించి భారత్-అమెరికా మధ్య చర్చలు జరుగుతున్నాయి. అయితే, ఈలోగా, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారతదేశంపై 25 శాతం సుంకాలు విధిస్తున్నట్లు ప్రకటించారు. ఆగస్టు

2 లో..

# ఉప రాష్ట్రపతి ఎన్నిక షెడ్యూల్ విడుదల

దాఖలుకు చివరి తేదీ, 22న స్క్రూటినీ ఉంటుంది. ఆగస్టు 25వ తేదీ వరకు నామినేషన్ ఉపసంహరణకు గడువు ఉంటుంది. సెప్టెంబర్ 9న ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరుగుతుంది. పోలింగ్ పూర్తయిన తర్వాత ఓట్ల లెక్కింపు ఉంటుంది. పార్లమెంటు శీతాకాల సమావేశాలు ప్రారంభమైన తొలిరోజే ధన్‌ఖడ్ తన పదవికి రాజీనామా చేశారు. ఆరోగ్యపరమైన కారణాలతో రాజీనామా చేసినట్లు ఆయన రాష్ట్రపతికి రాసిన లేఖలో పేర్కొన్నారు. 2022 ఆగస్టు 11న ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన ధన్‌ఖడ్‌కు 2027 ఆగస్టు వరకు పదవీ కాలం ఉంది. ఆయన రెండేళ్ల ముందే వైదొలిగారు. పార్లమెంటు ఉభయ సభల్లో వివిధ ఖాళీలతో కలిపి సభ్యుల సంఖ్య మొత్తం 786. మెజారిటీకి 394 మంది సభ్యుల మద్దతు అవసరం. లోక్‌సభలో ఎన్డీయేకు 293 మంది సభ్యుల బలం ఉంది. రాజ్యసభలో 129 మంది మద్దతు ఉంది. ఎన్డీయేకు 422 మంది, విపక్ష కూటమికి 313 మంది అనుకూలంగా ఉన్నారు. 2022 ఆగస్టు 11న ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన ధన్‌ఖడ్‌కు 2027 ఆగస్టు వరకు పదవీ కాలం ఉంది. ఆయన రెండేళ్ల ముందే వైదొలిగారు. పార్లమెంటు ఉభయ సభల్లో వివిధ ఖాళీలతో కలిపి సభ్యుల సంఖ్య మొత్తం 786. మెజారిటీకి 394 మంది సభ్యుల మద్దతు అవసరం. లోక్‌సభలో ఎన్డీయేకు 293 మంది సభ్యుల బలం ఉంది. రాజ్యసభలో 129 మంది మద్దతు ఉంది. ఎన్డీయేకు 422 మంది, విపక్ష కూటమికి 313 మంది అనుకూలంగా ఉన్నారు.

# 100 రోజుల్లో 12 మంది ఉగ్రవాదులు హతం

బలగాలు హతమార్చిన ఉగ్రవాదుల్లో ఆరుగురు పాకిస్థానీ ఉగ్రవాదులు ఉన్నారని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. మిగిలిన ఆరుగురికి జమ్ము కశ్మీర్‌లో జరిగిన ఉగ్రవాద దాడులతో సంబంధం ఉందని పేర్కొన్నాయి. పహల్గామ్ ఉగ్రవాద దాడి అనంతరం ఎన్ని ఆపరేషన్లు జరుగుతున్నాయో చెప్పడం కష్టమని, జమ్ము కశ్మీర్‌లోని అన్ని యూనిట్లు ఉగ్రవాద వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొంటున్నాయని సంబంధిత వర్గాలు వెల్లడించినట్లు మీడియాలో కథనాలు వచ్చాయి. ఏప్రిల్ 22న పహల్గామ్ ఉగ్రదాడి జరిగింది. మే 7న భారత్ ఆపరేషన్ సిందూర్ నిర్వహించింది. నాటి నుంచి ఆపరేషన్‌లు కొనసాగుతున్నాయి. ఇటీవల ఆపరేషన్ మహదేవ్‌లో పహల్గామ్ ఉగ్రదాడిలో పాల్గొన్న ముగ్గురు హతమయ్యారు. ఆపరేషన్ శివశక్తిలో మరో ఇద్దరు మృతి చెందారు.



# అమెరికాకు కోలుకోలేని దెబ్బ

7 నుండి ఈ సుంకాలు అమలులోకి రానున్నాయి. ఈ నేపథ్యంలోనే భారతదేశం కీలక నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. నివేదిక ప్రకారం, అమెరికాకు F-35 యుద్ధ విమానాలను కొనుగోలు చేయడానికి భారత్ నిరాకరించింది.

అమెరికన్ ఉత్పత్తుల కొనుగోలును వేగవంతం చేయాలని భారత ప్రభుత్వం ఆలోచిస్తున్నప్పటికీ, అమెరికా నుండి అదనపు రక్షణ ఉత్పత్తులను కొనుగోలు చేసే అవకాశం లేదని అధికారులను ఉటంకిస్తూ బ్లూమ్‌బెర్గ్ తన కథనంలో పేర్కొంది. బ్లూమ్‌బెర్గ్ విడుదల చేసిన నివేదిక ప్రకారం, F-35 స్టీల్త్ ఫైటర్ ఎయిర్‌క్రాఫ్ట్ కొనుగోలుపై ఆసక్తి లేదని భారత్ అమెరికాకు తెలియజేసిందని పేర్కొంది. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఫిబ్రవరి 2025లో అమెరికాను సందర్శించారు. వైట్ హౌస్‌లో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను కలిశారు. ఈ సందర్భంగా, ట్రంప్ భారతదేశానికి ఖీ-35 యుద్ధ విమానాలను విక్రయించడానికి ముందుకొచ్చారు. అయితే దేశీయంగా రక్షణ పరికరాల ఉమ్మడి రూపకల్పన, తయారీపై దృష్టి సారించిన భాగస్వామ్యాలపై భారత ప్రభుత్వం ఎక్కువ ఆసక్తి చూపుతుందని అధికారులు తెలిపారు. దీనిపై భారత రక్షణ మంత్రిత్వ శాఖ ఇంకా స్పందించలేదు. ఆగస్టు 1 నుండి భారతదేశం నుండి దిగుమతి చేసుకునే ఉత్పత్తులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 25 శాతం సుంకాన్ని ప్రకటించారు. రష్యా నుండి దిగుమతులకు శిక్షాత్మక చర్యగా భారతదేశంపై జరిమానాను కూడా విధించారు. ఇది 25 శాతం సుంకం నుండి వేరుగా ఉంటుంది. భారతదేశం సుంకాలు చాలా ఎక్కువగా ఉన్నందున అమెరికా భారతదేశంతో సాపేక్షంగా తక్కువ వాణిజ్యం చేసిందని ట్రంప్ భావిస్తున్నారు.

భారతదేశంపై డొనాల్డ్ ట్రంప్ సుంకాలు విధించిన తర్వాత, కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రి పియూష్ గోయల్ పార్లమెంటులో ఒక ప్రకటన చేశారు. సుంకాల ప్రభావాలను అంచనా వేస్తున్నామని, జాతీయ ప్రయోజనాలను పరిరక్షించడానికి, ముందుకు తీసుకెళ్లడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని పియూష్ గోయల్ అన్నారు. రైతులు, కార్మికులు, వ్యవస్థాపకులు, ఎగుమతిదారులు, పరిశ్రమలోని అన్ని వాటాదారుల రక్షణ, ప్రోత్సాహానికి మోదీ ప్రభుత్వం అత్యంత ప్రాముఖ్యతనిస్తుందని పియూష్ గోయల్ పార్లమెంటులో స్పష్టం చేశారు.



# రైతుకు నేరుగా రూ.20 వేలు ఇవ్వాలి

మందికే ఇస్తున్నారు... తల్లికి వందనం కింద 20 లక్షల మంది బిడ్డలకు కోత పెట్టారు... ఇప్పుడు సుఖీభవ పేరుతో రైతులకు తీరని అన్యాయం చేస్తున్నారు. అన్నదాత సుఖీభవ కింద రాష్ట్ర ప్రభుత్వమే రూ.20 వేలు ఇస్తుందని ఎన్నికల ప్రచారంలో బాబు గారు ఊదరగొట్టారు. కానీ గెలిచాక నాలుక మడతేశారు... కేంద్రం ఇచ్చే రూ.6 వేలతో ముడిపెట్టారు. కేంద్రం ఇచ్చే రూ.6 వేలు పక్కనబెడితే రాష్ట్ర నిధుల నుంచి మీరు ఇచ్చేది రూ.14 వేలు మాత్రమే. ఆనాడు ప్రతిపక్షంలో పెద్ద పెద్ద మాటలు చెప్పారు. కేంద్ర పథకంతో రాష్ట్రానికి ఏం సంబంధం అని మాటల తూటాలు పేల్చారు. కేంద్రం నేరుగా రైతుల ఖాతాల్లో వేస్తున్నప్పుడు మీరు ఇచ్చినట్టు ఎలా చెప్పుకుంటారు అని నాడు ప్రశ్నించారు. రెండూ కలిసే ప్రశ్నే లేదన్నారు.

ఆనాడు అన్ని మాటలు చెప్పిన మీరు ఇప్పుడు కేంద్రం నిధులతో ఎందుకు లింక్ పెట్టారు? మీరు ఇస్తామని చెప్పిన రూ.20 వేలలో కేంద్రం వాటాను ఎందుకు కలిపారు? హామీలు ఇచ్చేముందు కేంద్రం వాటాతో కలిపి అని ఎందుకు చెప్పలేదు? కేంద్రం ఇచ్చే పీఎం కిసాన్ పథకం దేశంలో ఉన్న రైతులందరికీ... ఏపీకి మాత్రమే కాదు కదా! దీనికి చంద్రబాబు గారు సమాధానం చెప్పాలి. రాష్ట్ర ప్రభుత్వం నేరుగా అన్నదాత సుఖీభవ పథకం కింద రైతుకు రూ.20 వేలు ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నాం” అంటూ షర్మిల స్పష్టం చేశారు.

# చేనేతలకు కూటమి ప్రభుత్వం గుడ్ న్యూస్

మర మగ్గాలు కలిగిన కుటుంబాలకు ఉచిత విద్యుత్ ద్వారా లబ్ధి చేకూరనుంది. చేనేతలకు ఇచ్చిన ఎన్నికల హామీని సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు మంత్రి సవిత. జాతీయ చేనేత దినోత్సవానికి వారం ముందుగానే ఉచిత విద్యుత్ పథకం అమలుకు సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. చేనేతలకు ఇచ్చిన ఎన్నికల హామీని నెరవేర్చడంపై సీఎం చంద్రబాబుకు మంత్రి సవిత ధన్యవాదాలు తెలిపారు. కడప జిల్లాలోని జమ్మలమడుగులోఇవాళ(శుక్రవారం) సీఎం చంద్రబాబు పర్యటించారు. ఈ సందర్భంగా చేనేతల ఉచిత విద్యుత్ అమలుపై సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు.



– రైతు కూలీ పెన్షన్ల మంజూరు..

మరోవైపు, వైసీపీ ప్రభుత్వం నిలిపివేసిన రాజధాని రైతు కూలీ పెన్షన్లను కూటమి ప్రభుత్వం తిరిగి మంజూరు చేసింది. ఈ సందర్భంగా కృష్ణయపాలెం గ్రామంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు రాజధాని రైతులు. గత వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాజధాని రైతు కూలీ పెన్షన్లను నిలిపివేసింది. రాజధాని ప్రాంత రైతు కూలీలకు పెన్షన్లు మంజూరైన నేపథ్యంలో హర్షం వ్యక్తం చేశారు కూలీలు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పెన్షన్లను యథావిధిగా కొనసాగిస్తామని ఎన్నికల ప్రచారంలో చంద్రబాబు హామీ ఇచ్చారు. ఇచ్చిన మాటకు చంద్రబాబు కట్టుబడి పెన్షన్లను మంజూరు చేయటం పట్ల రాజధాని రైతులు హర్షం వ్యక్తం చేశారు.

# ఏసీబీ కోర్టులో ఎంపీ మిథున్ రెడ్డి రిక్వెస్ట్

మొదటి పేజీ తరువాయి

నిందితులను అరెస్టు చేశారు. వారి రిమాండ్ నేటితో ముగియడంతో విజయవాడ కోర్టులో హాజరుపరిచారు. ఈ సందర్భంగా విచారణ జరిపిన న్యాయస్థానం.. నిందితుల రిమాండ్‌ను మరో 14 రోజులు పొడిగించింది. ఈ నెల 13వ తేదీ వరకు నిందితులకు రిమాండ్ విధిస్తున్నట్లు తెలిపింది. ఇదిలా ఉంటే వైసీపీ హయాంలో లిక్కర్ స్కాం జరిగిందని ఏపీ ప్రభుత్వం చెబుతోంది. ఈ కుంభకోణం కేసులో మిథున్ రెడ్డి ఏ4గా ఉన్నారు. ఈ నేపథ్యంలో గత నెల 19వ తేదీన ఆయనను విజయవాడలోని కార్యాలయంలో దాదాపు ఏడు గంటల పాటు సిట్ అధికారులు విచారణ జరిపారు. అనంతరం రాత్రి సమయంలో ఆయన్ను అరెస్టు చేసి, ఏసీబీ కోర్టులో హాజరుపరిచారు. అప్పుడు ఆగస్టు 1 దాకా రిమాండ్ విధిస్తూ ఏసీబీ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. తాజాగా ఈ రిమాండ్‌ను 13వ తేదీ దాకా పొడిగించింది.

# అన్నా నువ్వే మమ్మల్ని కాపాడాలి

ఒత్తిడి తెస్తున్నారు. ఆడవాళ్ల గొంతుతో సైబర్ నేరాలకు పాల్పడాలంటూ ఆదేశాలు ఇచ్చారు. ఇంగ్లీష్ రాదు, చాటింగ్ చేయలేమని చెప్పిన ఓ యువకుడిపై ఇనుప హాకీ స్టిక్‌తో దాడి చేశారు. విచక్షణా రహితంగా కొట్టారు. సైబర్ ముఠా నుంచి పారిపోలేని పరిస్థితిలో వారంతా బిక్కు బిక్కుమంటూ కాలం వెల్లదీస్తున్నారు. ఈ నేపథ్యంలోనే తమను కాపాడాలంటూ ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వీడియో సందేశం పంపారు. ఆ వీడియోలో తమ బాధనంతా చెప్పుకున్నారు. ‘అన్నా నువ్వే మమ్మల్ని కాపాడాలి’ అంటూ ప్రాధేయపడ్డారు. తమను సురక్షితంగా కుటుంబసభ్యుల దగ్గరకు చేర్చాలని కోరారు. ప్రస్తుతం ఆ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

# అనంతపురం వసతి గృహంలో ఫుడ్ పాయిజన్

పొక్కింది. దీంతో కళాశాల యాజమాన్యం అప్రమత్తమైంది. అందులోభాగంగా ఆసుపత్రిలో వీడియోలు తీయడాన్ని అడ్డుకుంది. ఒక మరికొంత మంది విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగా మారడంతో.. వారిని ఐసీయూకి తరలించి చికిత్స అందిస్తున్నారు. అదీకాక యూనివర్సిటీలో తాగు నీటి ట్యాంకును శుభ్రం చేయకపోవడంతోపాటు ఆహారం కలుషితం కావడం తమ అనారోగ్యానికి కారణమని విద్యార్థుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమకు ఈ పరిస్థితి రావడానికి కళాశాల యాజమాన్యం కారణమని వారు మండిపడుతున్నారు. ఈ ఘటనలో పలువురు ఆసుపత్రి నుంచి కొలుకుని ఇంటికి వెళ్లగా.. మరికొంత మంది ఆసుపత్రిలోనే చికిత్స పొందుతున్నారు. ఈ తరహా ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని యూనివర్సిటీ అధికారులకు వారు విజ్ఞప్తి చేస్తున్నారు. మరోవైపు ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు ఆరా తీశారు. మరోవైపు ఈ ఘటన చోటు చేసుకోవడంతో యూనివర్సిటీ అధికారులు అప్రమత్తమయ్యారు.

# సచివాలయం నుంచే తొలి అడుగు





ఆగస్టు 15 నుంచి సింపుల్ యూజ్ ప్లాస్టిక్ పూర్తిగా నిషేధించనున్నారు. వచ్చే ఏడాది జూన్ 5న పర్యావరణ దినోత్సవ సమయానికి ప్లాస్టిక్ లేని సచివాలయం, ప్లాస్టిక్ లేని రాష్ట్రం లక్ష్యంగా నిర్ణయం ఈ తీసుకున్నట్టు అధికారులు వివరించారు. ఉద్యోగులందరికీ స్టీల్ వాటర్ బాటిళ్లు పంపిణీ చేయనున్నారు. డిపార్ట్‌మెంట్స్ అంతటా రీయూజబుల్ బాటిళ్లు అందుబాటులో ఉంచుతారు. విజిటర్లు ఎక్కువగా వచ్చే ప్రాంతాల్లో భద్రతా పరిశీలనలతోపాటు ప్లాంట్ల ఏర్పాటు మీద దృష్టి పెట్టనున్నారు. బయట నుంచి నీళ్ల బాటిళ్లు తీసుకురావడాన్ని పూర్తిగా నియంత్రించనున్నారు. కట్టుదిట్టమైన స్క్రీనింగ్ అమలవుతుంది. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ “ప్రపంచవ్యాప్తంగా ప్లాస్టిక్ వ్యతిరేక ఉద్యమాలు నడుస్తున్నాయి. మన రాష్ట్రం ఆ దిశగా ముందడుగు వేస్తోంది. ప్లాస్టిక్ వల్ల జరిగే హాని అందరికీ అర్థమైంది. ప్రజలు మార్పు వైపు అడుగుపెట్టు తీరాల్సిందే. ప్రత్యామాయాలు చూపిస్తే వారూ సహకరిస్తారు. వచ్చే సంవత్సరం పర్యావరణ దినోత్సవానికి ‘ప్లాస్టిక్ ఫ్రీ ఆంధ్రప్రదేశ్’ని లక్ష్యంగా పెట్టుకున్నాం” అని తెలిపారు. ఇప్పటికే ఈ ఏడాది జనవరి నుంచి ప్రతి మూడో శనివారం ‘స్వచ్ఛాంధ్ర’ కార్యక్రమం జరుగుతోందని తెలిపారు. ఇదే తాత్వికతతో ప్లాస్టిక్ నిషేధానికి జాగ్రత్తలు ప్రారంభించాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు.

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

## హరికిషన్ సింగ్ సుర్జీత్ కు నివాళి



మనగళం, కర్నూలు సిటీ : సీపీఎం నేత దివంగత హరికిషన్ సింగ్ సుర్జీత్ 17 వ వర్ధంతి సభను శుక్రవారం ఆ పార్టీ నగర కార్యదర్శివర్గ సభ్యుడు రామాంజనేయులు అధ్యక్షతన నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి సీపీఎం నగర కార్యదర్శి ఎం రాజశేఖర్, నగర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ ఎం డి షరీఫ్, డి అబ్దుల్ దేశాయ్ తదితర నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.బ్రిటిష్ పాలనకు వ్యతిరేఖంగా పోరాటం చేసి, లాఠీల దెబ్బలు, బుల్లెట్ల మోతల మధ్య బ్రిటిష్ జెండాను తొలిగించి.. జాతీయ జెండాను ఎగరేసిన ధీరుడు హరికిషన్ సింగ్ సుర్జీత్ అని కొనియడారు. కార్యక్రమంలో నగర నాయకులు మద్దిలేటి రాంబాబు, శ్రీనివాసులు, షేక్ షా వలి, కుమార్, నాగరాజు, బజారి, బాలు, వేణు, విజయ్, సురేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ టీ ఆర్ భరోసా పెన్షన్ ఎంతో ఆసరా

మనగళం, కర్నూలు సిటీ : దేశంలో ఎక్కడా లేనివిధంగా ఎక్కువ పెంచి అర్హులైన వృద్ధులు, ఒంటరి మహిళలు, గీత, నేత కార్మికులకు, డప్పు కళాకారులకు, దివ్యాంగులకు, ధీర్ఘకాలిక రోగులకు ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా ప్రతి నెల ఒకటవ తేదీననే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఎన్ టి ఆర్ భరోసా పెన్షన్ అందిస్తూ ఆసరాగా నిలుస్తుందని టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి అన్నారు. నంద్యాల జిల్లా నందికొట్కూరు పట్టణంలోని 24 వ వార్డు బైరెడ్డి నగర్ లో శుక్రవారం మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి ఎన్ టి ఆర్ భరోసా పెన్షన్లు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఐదేళ్ల వైసీపీ జగన్ ప్రభుత్వం అర్హులైన పెన్షన్ దారులకు దశల వారిగా వెయ్యి రూపాయలు పెంచితే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దివ్యాంగుల కు ఏకంగా రూ. 3 వేలు పెంచి నెలకు రూ. 6 వేల పెన్షన్ ఇస్తున్నారన్నారు. దీర్గకాళిక రోగులు, 100 శాతం వికలత్వం ఉన్న దివ్యాంగులకు రూ. 10 వేలు, 15 వేల రూపాయల పెన్షన్ అందిస్తూ ఆ కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలిచిందని బైరెడ్డి రాజశేఖరరెడ్డి వివరించారు. అర్హులైన ఒంటరి, వితంతు మహిళలకు, వృద్ధులకు నెలకు రూ. 4 వేల పెన్షన్ ప్రతి నెల ఒకటవ తేదీననే ఇస్తూ మేమున్నాం అన్న భరోసా ఉమ్మడి ప్రభుత్వం అందిస్తుందని, ప్రజలు అండగా ఉండాలనీ బైరెడ్డి కోరారు. కార్యక్రమంలో



నందికొట్కూరు మున్సిపల్ చైర్మన్ డి. సుధాకర్ రెడ్డి, దక్షిణ మధ్య రైల్వే జోనల్ వినియోగదారుల కన్సల్టేట్ కమిటీ మెంబర్ నాగేశ్వరావు, బి ఎస్ ఎన్ ఎల్ వినియోగందారుల సలహా కమిటీ సభ్యులు కురువ రమేష్, కౌన్సిలర్ చాంద్ బాషా, నెహ్రు నగర్ శ్రీనివాసనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలి




మనగళం, కర్నూలు సిటీ : సీఐటీయూ ఓల్డ్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో కరెంటు స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని, పాత మీటర్లనే కొనసాగించాలని కోరుతూ కర్నూలు ఓల్డ్ సిటీ మండి బజారులో నగర నాయకులు రాంబాబు అధ్యక్షతన సంతకాల సేకరణ జరిగింది. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నగర ప్రధాన కార్యదర్శి విజయ రామాంజనేయులు, నగర ఉపాధ్యక్షులు నాగ స్వాములు మాట్లాడుతూ ఎన్నికల ముందు స్మార్ట్ మీటర్లను రద్దు చేస్తామని లోకేష్, కరెంటు మీటర్ల బిల్లులు పెంచమని చంద్రబాబునాయుడు ప్రజలకు హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అయితే నేడు ఇచ్చిన మాట తప్పుతూ స్మార్ట్ మీటర్లను ప్రజలకు అంటగట్టే ప్రయత్నాన్ని వ్యతిరేకిస్తున్నమన్నారు. గత వైసీపీ ప్రభుత్వం రైతులను మోసం చేస్తూ రైతులకు స్మార్ట్ మీటర్లు బిగించే ప్రయత్నాన్ని వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో వ్యతిరేకించాయన్నారు. అదాని ఒప్పందాన్ని రద్దుచేసి ప్రజలకు తక్కువ ధరతో నాణ్యమైన కరెంటు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆగస్టు 5న కరెంటు కార్యాలయాలు, సబ్ స్టేషన్ల ముందు ధర్నా చేయాలని కార్మిక సంఘాలు ప్రజాసంఘాలు నిర్ణయించాయన్నారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు బజారన్న, చాంద్ బాషా, వేణు, అంజి, బాబ్లీ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీని కలిసిన మహిళా పోలీసు స్టేషన్ డీఎస్పీ



మనగళం, కర్నూలు క్రైం : ఎమ్మిగనూరు డీఎస్పీ గా పని చేస్తూ సాధారణ బదిలీలలో భాగంగా మహిళా పోలీసు స్టేషన్ నూతన డీఎస్పీ గా బాధ్యతలు స్వీకరించిన ఎమ్. ఉపేంద్రబాబు శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. మహిళలు, బాలికల పై జరిగే నేరాల పట్ల ప్రత్యేక దృష్టి సారించి అరికట్టేందుకు కృషి చేస్తామని, శక్తి యాప్, శక్తి వాట్సాప్ గురించి, మహిళా చట్టాలపై కళాశాలల్లో, పాఠశాలలో మహిళల భద్రతే లక్ష్యంగా అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా డీఎస్పీ తెలిపారు.

## నేడు నగరపాలక సర్వసభ్య సమావేశం

మనగళం, కర్నూలు కార్పొరేషన్ : నగరపాలక సంస్థ సర్వసభ్య సమావేశం శనివారం నిర్వహిస్తున్నట్లు కమిషనర్ పి.విశ్వనాథ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 3 గంటలకు స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో సమావేశం జరుగుతుందని, 19 అంశాలపై పాలకవర్గం చర్చించి నిర్ణయాలు తీసుకుంటుందని పేర్కొన్నారు.

## స్థాయి సంఘ సభ్యులకు నియామక పత్రాలు అందజేత



మనగళం, కర్నూలు కార్పొరేషన్ : కర్నూలు నగరపాలక సంస్థ స్థాయి సంఘం ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన సభ్యులకు కమిషనర్ పి.విశ్వనాథ్ నియామక పత్రాలు అందజేశారు. శుక్రవారం నగరపాలక కార్యాలయంలో మేయర్ బి.వై. రామయ్య, కమిషనర్ చేతుల మీదుగా సభ్యులు డిక్లరేషన్ ఫాంలను అహమ్మద్ షేక్, నారాయణ రెడ్డి ఇప్పల, మునెమ్మ కురువ, వెంకటేశ్వర్లు, సాంబశివ రావు చేన్నబోయిన అందుకున్నారు.నూతన సభ్యులకు మేయర్, కమిషనర్ అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, మేనేజర్ చిన్నరాముడు, కార్పొరేటర్ క్రిష్ణకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ తరగతి గదులను పూర్తి చేయాలి

మనగళం, కర్నూలు సిటీ : పెండింగ్ లో ఉన్న తరగతి గదులు కూటమి ప్రభుత్వం వెంటనే పూర్తి చేయించాలని సీపీఎం పట్టణ కమిటీ నాయకులు రాముడు, సురేష్, కృష్ణ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం పాఠశాల సమస్యల పైసీపీఎం పట్టణ కమిటీ సభ్యులు సర్వే చేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం నాడు నేడు కార్యక్రమం ద్వారా చేపట్టిన భవన నిర్మాణాలు నేటికీ పెండింగ్ లో ఉన్నాయన్నారు. దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, కూటమి ప్రభుత్వం స్పందించి వెంటనే పూర్తి చేయించాలని డిమాండ్ చేశారు. ఎంపీపీ స్కూల్ శివనగర్, ఆది ఆంధ్ర పాఠశాల ఎంపీపీ స్కూల్ వివర్స్ కాలనీ, జడ్.పి.హెచ్.ఎస్ హై స్కూల్ సోమనూరు రోడ్డు, జడ్.పి.హెచ్.ఎస్ వివర్స్ కాలనీ హైస్కూలు, జడ్పీహెచ్ఎస్ హైస్కూలు ఎమ్మెస్ నగర్ హై స్కూల్ లలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.



## స్వచ్ఛ నగరాన్ని సాధిద్దాం

మనగళం, కర్నూలు సిటీ : నగర ప్రజల సహకారంతో స్వచ్ఛ నగరాన్ని సాధిస్తామని కమిషనర్ పి.విశ్వనాథ్ అన్నారు. శుక్రవారం ఆయన యుకాన్ ప్లాజా వద్ద తొలి నిర్మాణపు వ్యర్థాల సేకరణను ప్రారంభించారు. అదేవిధంగా రాజ్‌విహార్ సమీపంలోని హంద్రీ ఒడ్డున ఎల్లమ్మ గుడి నుండి బుధవారపేట బ్రిడ్జి వరకు నిర్మాణం ఉన్న బండ్ రహదారిని నగరపాలక, జవనరుల శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో నిర్మాణ రంగ వ్యర్థాలను ఎక్కడబడితే అక్కడ పారేయడం కారణంగా పలు ప్రాంతాలు అపరిశుభ్రంగా మారుతున్నాయని, దీన్ని దృష్టిలో ఉంచుకుని శుక్రవారం నుండి నూతన విధానాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. నగర పరిధిలో ఎక్కడైనా నిర్మాణ రంగ వ్యర్థాలుంటే యజమానులు ०91-9100030250 లేదా 08518-221847 నెంబర్‌లకు కాల్ చేసి తెలియజేయాలని సూచించారు. ప్రత్యేక సిబ్బంది వచ్చి వాటిని సేకరిస్తారని పేర్కొన్నారు. ట్రాక్టర్‌కి రూ.500/- టిప్పర్‌కి రూ.1,000/- చొప్పున రవాణా చార్జీలను చెల్లించాల్సి ఉంటుందని చెప్పారు. వ్యర్థాలను జొహరపురం సి అండ్ డి వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్‌కు తరలించి, పునర్వినియోగం ద్వారా ఇటుకలను తయారు చేస్తామన్నారు. ఈ విధానానికి నగర ప్రజలు సహకరించాలని, సి అండ్ డి వేస్ట్‌ను నగరపాలక వాహనాలకే అప్పగించాలని కమిషనర్ కోరారు. కార్యక్రమంలో సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, ఇంచార్జీ ఎస్ఈ శేషసాయి, డీఈఈ క్రిష్ణలత, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాషా, బిల్డింగ్ సూపర్వైజర్ మధుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.



## పోక్సో చట్టానికి లింగ భేదం లేదు




మనగళం, కర్నూలు సిటీ: మైనర్ లకు లైంగిక వేదింపుల నుండి రక్షణ కొరకే పోక్సో చట్టం అని కమ్యూనిటీ మెడిసిన్ విభాగాధిపతి ప్రొఫెసర్ సుధాకుమారి అన్నారు. శుక్రవారం కర్నూలు మెడికల్ కాలేజీ లోని కమ్యూనిటీ మెడిసిన్ డిపార్టుమెంట్ లో హౌస్ సర్జన్ ల అకడమిక్ అక్టివిటీ విభాగం హౌస్ సర్జన్ లు ప్రణతి, పార్వతి పోక్సో చట్టం పై పిపిటిల ద్వారా వివరించారు. ఇందులో 2012 లో ఈ చట్టం అమల్లోకి వచ్చిందని, ఈ చట్టం కింద 18 సంవత్సరాలు వయసుకుంటే తక్కువ ఉన్న పిల్లలందరికీ లైంగిక వేధింపులు నుండి రక్షణ కల్పిస్తుందన్నారు. అమ్మాయిలు, అబ్బాయిలు, థర్డ్ జెండర్ పిల్లలకి కూడా వర్తిస్తుంది అని తెలిపారు. సొంత బంధువులు అయినా సరే మైనర్ లపై లైంగిక దాడి కి పాల్పడితే కఠినమైన శిక్షలు ఈ చట్టం ద్వారా తీసుకోబడతాయన్నారు. ఈ చట్టం అమలుకు ప్రత్యేక అధికారులు కూడా ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సింధియా శుభప్రద, అసోసియేట్ ప్రొఫెసర్లు డా. అరుణ, డా.రేణుక, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డా. వెంకటేశ్వర్లు డా. రవి నాయక్ , డా.నాగరాజు, డా. పుష్పలత డా.వైష్ణవి, డా. ప్రసన్న రాణి, డి.సి.హెచ్.యస్. డా. సర్ణ కుమారి, లెక్చరర్లు సురేష్ కుమార్, సరిత,భవాని ప్రసాద్, యస్.ఆర్. యాస్మిన్, పి.జిలు సౌమ్య, సబిహా హౌస్ సర్జన్లు తదితరులు పాల్గొన్నారు.

## బీడీ కార్మికులకు న్యాయం చేయాలి



మనగళం, కర్నూలు సిటీ : ఓల్డ్ సిటీ సీఐటీయూ కార్యాలయంలో శుక్రవారం అబ్దుల్ దేశాయ్ అధ్యక్షతన బీడీ కార్మికుల సమావేశం నిర్వహించారు. బీడీ కార్మికుల యూనియన్ నాయకులు రాష్ట్ర కో కన్వీనర్ పి ఇక్బాల్ హుస్సేన్, నాయకులు సుధాకర్ అప్ప, రాముడు మాట్లాడుతూ లేబర్ ఆఫీసర్లు, యజమానులు మధ్య జరిగిన ఒప్పందం మేరకు వెయ్యి బీడీలకు రెండు వందల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జూన్ నెల నుండి వేతనాలుఇస్తామని సంతకాలు చేసిన యజమానులు ఇవ్వకపోవడం దారుణమన్నారు. కేరళ రాష్ట్రంలో వేయి బీడీలకు ఐదువందల రూపాయలు ఇస్తున్నారని గుర్తు చేశారు. అదేవిధంగా నెల్లూరు, తాడిపత్రి, కడప లలోనూ వెయ్యి బీడీలకు రెండువందల యాభై రూపాయలు ఇస్తున్నారని చెప్పారు. అయితే కర్నూల్ నగరంలో యజమానులు ఇప్పటికీ వేయి బీడీలకు 170,190 రూపాయలు మాత్రమే ఇస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఒప్పంద మేరకు వెయ్యి బీడీలకు రెండువందల ఇరవై రూపాలయలు కార్మికులకు చెల్లించాలని, లేని పక్షంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ రెహమాన్ చాంద్ బాషా, మాలన్ బి గౌసియా, ఫర్జానా, ఖాజామని ,సలీం, ఖాతూ, బద్రున్ నిసా తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలంలో పూజారి నుంచి నగదు రికవరీ



మనగళం శ్రీశైలం : శ్రీశైలం మల్లన్న క్షేత్రంలో స్వామివారి ఆలయంలో హుండీ నుంచి నగదు దొంగలించిన పూజారిని అదుపులోకి తీసుకున్నట్లు సీఐ జి.ప్రసాదరావు వెల్లడించారు. ఆయన మాట్లాడుతూ.. ఆ పూజారి ఇప్పటికే 12సార్లు దొంగతనానికి పాల్పడినట్లు తెలిసిందన్నారు. అతని నుంచి రూ.1.24 లక్షలు స్వాధీనం చేసుకున్నామన్నారు. రిమాండ్ నిమిత్తం ఆత్మకూరు కోర్టుకు తరలించినట్లు చెప్పారు.

# 'మహిళా'...'లోకాని'కి... 'మణి'..'హార'మే...



- □ సాధారణ మధ్యతరగతి కుటుంబాన...జన్మించారు
- □ విలువలకు..ప్రాధాన్యమిచ్చే...తల్లి,దండ్రుల ఇంట...పెరిగారు
- □ వైద్యురాలవ్వాలని,సినీ రంగాన..రాణించాలని..ఆశించారు
- □ తొలి,మలి...లక్ష్యాలు..తప్పి పోయినా..నిరాశ పడలేదు
- □ ఉన్నత విద్యలను..అభ్యసించారు
- □ ఆదర్శప్రాయుడైన భర్త చేయందుకుని...మెట్టినింట..అడుగిడారు
- □ పుట్టినింటికి, మెట్టినింటికి.. వన్నె.. తెచ్చే.. వ్యవహార శైలితో..అందరి..మెప్పును..పొందారు
- □ భర్త ప్రోత్సాహంతో అనూహ్యంగా..వైకాపా నుంచి రాజకీయ అ(తె)రంగేట్రం..చేశారు
- □ సాధారణ కార్యకర్త స్థాయి నుంచి..రాష్ట్ర స్థాయిని..చేరారు
- □ కుటుంబ,పార్టీ బాధ్యతలను సమన్వయంతో... సరి..చూసుకుంటున్న..స్త్రీమూర్తి
- □ ఆధునిక యుగంలోనూ...స్వచ్ఛ రాజకీయాలు.. నెరపుతానంటోన్న...సదాశయవాది
- □ పార్టీ మార్పునకు..ఆఫర్లొచ్చినా...అంగీకరించని...నిస్వార్థపరురాలు
- □ ఆర్థిక స్వావలంబనతోనే.. మహిళల జీవితాల్లో వెలుగులు నిండుతాయంటోన్న... మహిళాభ్యుదయవాది
- □ పాశ్చ్యాత్య ధోరణులకు ప్రాధాన్యమిచ్చి, ఆచార, సాంప్రదాయాలకు తిలోదకాలివ్వరాదని యువతకు సూచిస్తున్న...మార్గదర్శి
- □ అవసరార్థుల సేవలో..అనునిత్యం ఉంటోన్న....స్నేహశీలి
- □ అనాధలు, మూగ జీవుల.. క్షుద్బాధ.. తీర్చడమే... తన జీవితాశయమంటోన్న..మానవతావాది మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లా నాగవేణి రెడ్డి.. జీవిత విజయ ప్రస్థానమిది...

(యస్.బి.నందకిషోర్,సీనియర్ జర్నలిస్ట్
మొబైల్ నెంబర్స్ : 80087 88416, 94900 19196)

**...మహిళల సంక్షేమమే...ధ్యేయం....వారి...శ్రేయస్సే...లక్ష్యం...**
**...అధిష్టానం..ఆదేశాలే...శిరోధార్యం...పార్టీ..బలోపేతానికి..అహరహం...సంసిద్ధం...**

(మన గళం,కర్నూలు) : "...ఓ..సాధారణ మధ్య తరగతి మహిళ..ఆలోచనా పరిధి...తను, తన కుటుంబం...అనే చట్రంలోనే..ఉంటుంది. ఇది సర్వ సాధారణం, అత్యంత సహజం కూడానూ...కానీ..ఇక్కడ ప్రస్తావిస్తోన్న ఆధునిక మహిళ..అందుకు పూర్తిగా భిన్నమే...విభిన్నమే. సమోన్నత విలువలతో ఉన్నత విద్యలను అభ్యసించిన ఆ మహిళ ఓ సగటు మహిళగా యోచించనే లేదు. బాగుండమంటే తను, తన వారు మాత్రమే బాగుండడం కాదు..అందరూ బాగుండాలి, అందులో మనముండాలనే విశాల భావాలు..తనవి. మన చుట్టూ ఉండే సమాజం సైతం తన కుటుంబమేనని భావించారామె. ఆ సమాజాన ప్రతినిధులైన ప్రజా సమస్యల పరిష్కారానికి తాను సైతమంటూ...తన వంతుగ..నడుం బిగించారు. అందుకోసం..తానెన్నడూ...ఊహించని..రంగాన కాలు మోపారు. ప్రజా శ్రేయస్సే పరమావధిగ, అహరహం శ్రమించాలని కంకణబద్ధురాలైన తాను..అందుకు రాజకీయరంగమే సరైన వేదికని గ్రహించి, రాజకీయ అ(తె)రంగేట్రం చేశారు. తనలోని చిత్తశుద్ధి,అంకితభావాలతో ఓ సామాన్య కార్యకర్తగ పార్టీలో చేరిన తాను..అనతి కాలంలోనే అంచలంచలుగ ఎదిగి,రాష్ట్ర స్థాయి నేతగ ఎదిగారు. తానే..వైకాపా నేత..కల్లా నాగవేణి రెడ్డి. తన జీవిత ప్రస్థానంలోని పలు విశేషాల సమాహారం...మన గళం పాఠకులకు..ప్రత్యేకం..."

స్వగతం :
పూర్తి పేరు : కల్లా నాగవేణి రెడ్డి
తల్లి,దండ్రులు : లక్ష్మిదేవి,క్రిష్ణారెడ్డి(కీ.శే.) దంపతులు
స్వస్థలం : కర్నూలు
పుట్టిన తేదీ : నవంబర్ 23,1989

కుటుంబ నేపథ్యం : సామాన్య మధ్య తరగతి కుటుంబం వారిది. తన తండ్రి భారత సైన్యంలో పని చేసి, పదవీ విరమణ నొందారు. ఆనక కర్నూలు నగరంలోని ప్రభుత్వ ముద్రణాలయంలో ఉద్యోగం చేశారు. తన తల్లి కుటుంబ కార్యకలాపాల నిర్వర్తణలో తన తండ్రికి చేదోడు,వాదోడుగా ఉండేవారు. వారు మొత్తం వారి తల్లి,దండ్రులకు నలుగురు సంతానం. 2 అక్కలు, 1 అన్న తరువాత చివరగా తాను జన్మించారు.

కుటుంబం : వారికి జూన్ 2వ తేదీ, 2010లో వివాహమైంది. తన భర్త పేరు కల్లా నరసింహా రెడ్డి, తాను బిజినెస్ చేస్తున్నారు. ఆ దంపతులకు ఇద్దరు సంతానం. ఇద్దరూ అబ్బాయిలే. వారి పెద్దబ్బాయి పేరు కల్లా సుశాంత్ రెడ్డి, తాను 8వ తరగతి చదువుతున్నాడు. రెండో అబ్బాయి పేరు కల్లా భోజేశ్వర్ రెడ్డి, తాను 3వ తరగతి చదువుతున్నాడు.



విద్యాభ్యాసం : తాను పదో తరగతి దాకా కర్నూలు నగరంలోని స్థానిక ఎన్.ఆర్.పేటలో ఉన్న శ్రీ లక్ష్మి,కె.ఎన్.ఆర్.విద్యా సంస్థల్లో చదివారు. ఇంటర్ కోర్సును కె.వి.ఆర్.మహిళా కళాశాల నుంచి పూర్తి చేశారు. డిగ్రీ సెయింట్ జాన్స్ కళాశాల నుంచి, అనంతపురం ఎస్.కె.యూనివర్శిటీ నుంచి ఎం.బి.ఏ.కోర్సును పూర్తి చేశారు.

అనుకున్నదొక్కటి...అయ్యిందొక్కటి : తాను విద్యార్జనలో యావరేజ్ స్టూడెంట్. దీంతో వైద్యనిపుణురాలవ్వాలనుకున్న తన తొలి లక్ష్యం..తప్పిపోయింది. ఆనక...సినిమాల్లో రాణించాలని ఆశించారామె. అయితే..ఆ రంగం పట్ల సమాజంలో పలువురికి సదభిప్రాయం లేకపోవడంతో పలు అవకాశాలు వచ్చినా..అందుకోలేకపోయారామె. ఇదే క్రమంలో పలు ప్రముఖ సాటిలైట్ ఛానళ్ళలో తాను యాడ్స్ చేశారు. కుటుంబ సభ్యులకు ఇష్టం లేని నేపథ్యంలో ఆమె మలి లక్ష్యం సైతం...చేజారిపోయింది. అయినా..తాను నిరాశ పడలేదు. నైరాశ్యంలో కుంగిపోని ధీశాలి తాను.

న(మె)చ్చిన..నేతలు : వైకాపా అధినేత వై.ఎస్.జగన్,అదే పార్టీకి చెందిన కర్నూలు నేతలు ఎస్.వి.మోహన్ రెడ్డి,ఎస్.వి.విజయ మనోహరిలు తాను మెచ్చిన, తనకు నచ్చిన..నాయకులు.

సినిమాలు : గతంలో చూసేవారు. ఇప్పుడు వీలు చిక్కితే..సందేశాత్మక చిత్రాలు, హాస్య చిత్రాలను...అప్పుడప్పుడూ వీక్షిస్తుంటారు.

రుచి-అభిరుచి : తాను ఆహారపదార్థాల్లో ఎక్కువగా ఎగ్స్ ను వినియోగిస్తుంటారు. అయితే సాంప్రదాయ,సాత్వికాహారాన్నే ఎక్కువగా ఇష్టపడతారు. ఇక అభిరుచుల విషయానికి వస్తే..డాన్స్,వ్యాయామం,పాటలు వినడమే.

బాధ-ఆనందం : తానమితంగా ప్రేమించే తన తండ్రి మరణం తనను తీవ్రంగా కలచి వేసింది. ఓ విధంగా చెప్పాలంటే..సుధీర్ఘ కాలం పాటు, తనను ఆ ఘటన ఎంతగనో వే(బా)ధించింది. ఇక ఆనందించిన సందర్భాలంటే..తమకు సంతానం కలగడం, వారితో గడిపిన, గడిపే మధుర క్షణాలన్నీ.

స్ఫూర్తి-ఆదర్శం : ఇంకెవ్వరు..? తన భర్త కల్లా నరసింహా రెడ్డే. తన ప్రోత్సాహంతోనే తాను రాజకీయ అ(తె)రంగేట్రం చేశారు. తన సహాయ,సహకారాలతోనే..తాను రాజకీయాల్లో కొనసాగగలుగుతున్నానని, అందువల్ల ఆయనే..తనకు స్ఫూర్తి ప్రదాతని, ఆయనే తనకు ఆదర్శమని చెబుతారామె.

అనూహ్య..అవకాశం..అనుకోని...అందలం : తాను రాజకీయాలకు పూర్తిగా కొత్త. అందులోనూ తన పుట్టింటి వారి తరపున రాజకీయాల్లో ఉన్నవారు ఎవ్వరూ లేరు. అయినా..తనకు అవకాశమన్నది తన భర్త రూపంలో అంది వచ్చింది. రాజకీయాలంటే స్వతహాగా ఆసక్తి ఉన్న తన భర్త కల్లా నరసింహారెడ్డి ప్రోద్బలంతో ఆమె గత మూడేళ్ల కిందటే రాజకీయ అ(తె)రంగేట్రం చేశారు. వైకాపా కర్నూలు జిల్లా అధ్యక్షుడు ఎస్.వి.మోహన్ రెడ్డి సమక్షంలో ఆమె కార్యకర్తగా పార్టీ కండువా కప్పుకున్నారు. ఓ సాధారణ మహిళా కార్యకర్తగా పార్టీలో చేరిన ఆమె అనతి కాలంలోనే...వైకాపా మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్థాయిని చేరారు.

వైకాపా..గూటికి చేరినదందుకే : తనకు స్వతహాగా వైకాపా అధినేత వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి అంటే ఇష్టం. ఆయన వ్యవహార శైలి, ఆయన తెగువ,తీరు,తెన్నులు తనకెంతో నచ్చుతాయి. అందులోనూ ముఖ్యమంత్రి కొడుకైనా, ఎన్నో కష్టాలకోర్చి, వేల కిలోమీటర్ల పాదయాత్ర చేసి, కేంద్రాన్ని ఢీకొని, ప్రజల కోసం ఆయన పెట్టిన పార్టీలో చేరాలని ఆమె నిర్ణయించుకుని, ఆ పార్టీ గూటికి చేరారామె.

వారే..నిజమైన...రాజకీయ నాయకులు : నిజమైన రాజకీయ నాయకులెలా ఉండాలంటే...ఆమె చెప్పే సమాధానం వింటే ఎవ్వరికైనా..ఔరా అనిపిస్తుంది. తాను రాజకీయాల్లోకి వచ్చి, కేవలం మూడేళ్ల అనతి కాలమే అయినా..ఎంతో పరిణితి చెందిన రాజకీయ నాయకురాలిగా...నిస్వార్థ సేవలందించే వారే నిజమైన రాజకీయ నాయకులని చెప్పే..సత్యవాది...తాను.

నిష్కల్మష...రాజకీయాలు చేయాలని తపిస్తోన్న..నాయకురాలు : ప్రస్తుత రాజకీయాలన్నీ పూర్తిగా డబ్బుతో కూడుకున్నవని, స్వార్థపరమైన రాజకీయాలే ఇప్పుడు
















నడుస్తున్నాయంటే..కొంతవరకు అది నిజమేనైనా..నిష్కల్మష,నిస్వార్ధ రాజకీయాలు నెరుపుతూ...ప్రజలకు సేవ చేయవచ్చంటోన్న...సదాశయవాది..తాను.

ఆఫరొచ్చినా...అంగీకరించని..నిస్వార్ధపరురాలు : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక..పార్టీ మారాలని కొందరు సూచించారు. ఆ దిశగా ఓ ఆఫర్ సైతం తనకు అందినా..వైకాపా, అధినేత వై.ఎస్.జగన్ అంటే ఉన్న మక్కువతో...ఆ ఆఫర్ ను సుతిమెత్తగా తిరస్కరించిన..నిస్వార్ధపరురాలామె.

కుటుంబ సభ్యుల..సహకారం..అనిర్వచనీయం : తాను ఓ భార్యగా,తల్లిగా ఓ వైపు కుటుంబ బాధ్యతలను నిర్వర్తిస్తూనే, మరో వైపు రాజకీయ నాయకురాలిగా సమాజ బాగోగుల కోసం పని చేయాల్సిన పరిస్థితి. మరి..ఈ రెండు బాధ్యతలను మీరెలా...బ్యాలెన్స్ చేసుకోగలరంటే..తాను ఒక్కటే చెబుతారు. తన కుటుంబ సభ్యుల..ముఖ్యంగా తన భర్త, తన సంతానం సంపూర్ణ సహాయ,సహకారాలు తనకు అంది వచ్చాయని, అందువల్లనే ఈ జోడు గుర్రాల స్వారీని సైతం తాను అలవోకగా చేయగలుగుతున్నానంటుంటారామె.

మహిళలకు..సందేశం : తాను ఉన్నత విద్యావంతురాలైన ఓ ఆధునిక మహిళ. సాటి మహిళలకు ఎలాంటి సందేశమిస్తారంటే..ఆమె ఠక్కున ఒక్కటే చెబుతారు. మహిళ ఖచ్చితంగా విద్యార్జన చేయాలంటారామె. విద్యతోనే మహిళల జీవన చిత్రం సమూలంగా మారుతుందని ప్రగాఢ విశ్వాసమామెకుంది.



ఉన్నత విద్యలను అభ్యసించి, ఉద్యోగ,ఉపాధి అవకాశాలను అంది పుచ్చుకుని, ఆర్థిక స్వావలంబన సాధించాలంటూ సూచిస్తున్న తాను..ఓ..మహిళాభ్యుదయవాది.

యువతకు...సందేశం : యువత..యోచనా విధానంలో సమూల మార్పులు రావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందంటారామె. పాశ్చ్యాత్య జగత్తున ఫ్యాషన్లంటూ విపరీత పోకడలకు పోకుండా, మన ఆచార,సాంప్రదాయాలను ఆచరిస్తూ,పెద్దలను గౌరవిస్తూ,తగిన లక్ష్యాలను నిర్దేశించుకుని..వాటి సాధనకు శ్రమించి, జీవితాన స్థిరపడి, సమాజ సేవలో తరించాలని సూచిస్తున్న తాను..ఓ..మార్గదర్శి.

నిరంతర..సేవకురాలే : తనను సమస్యల్లో ఉన్న అవసరార్థులెవ్వరైనా, బాధితులెవరైనా, ఎప్పుడైనా స్థానిక సెయింట్ జోసెఫ్ కళాశాల వద్ద నున్న తన నివాసంలో నేరుగా కలువవచ్చని ఆమె చెబుతున్నారు. అలా వీలు కాని పక్షంలో తన మొబైల్ నెంబర్ : 86394 80216లో ఎప్పుడైనా సంప్రదించి, తగిన సలహాలు,సూచనలు..పొందవచ్చంటోన్న..తాను..ఓ..స్నేహశీలి.

జీవితాశయం : వీలైనంతలో అన్నార్థులకు సేవలందించాలి. మనుష్యులే కాదు, జంతువులకు సైతం ఆకలుంటుంది. మూగ జీవాలకు ఆహార మందించాలి, అలాగే అనాథలు,ముసలి,ముతక వారికి ఆశ్రయం కల్పించేందుకు ఓ అనాధాశ్రమాన్ని ఏర్పాటు చేసి, ఆహార,వైద్య సేవలందిస్తూ..ముందుకు సాగాలన్నదే..తన జీవితాశయమంటోన్న..తాను...నిస్సందేహంగా..ఓ..మనసున్న మనిషి,మానవతావాది.






# జిల్లా కలెక్టర్ చొరవతో వితంతు పెన్షన్లు మంజూరు

మనగళం, కర్నూలు కలెక్టరేట్: జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా చొరవతో రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్ తీసుకుంటూ భర్త లు చనిపోయిన వారికి కొత్తగా వితంతు పెన్షన్లను మంజూరు చేసింది. ఇందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా లక్షా 8 వేల మందికి వితంతువులకు కొత్తగా పెన్షన్లు మంజూరు అయ్యాయి. అలాగే జిల్లాలో 3502 మందికి వితంతు పెన్షన్ లు మంజూరు అయ్యాయి. గతంలో చిన్న టేకూరు గ్రామానికి పెన్షన్ పంపిణీ చేసేందుకు జిల్లా కలెక్టర్ వెళ్లిన సందర్భంగా కురువ అంజనమ్మ, బోయ లక్ష్మీదేవి జిల్లా కలెక్టర్ తో మాట్లాడుతూ పెన్షన్ తీసుకుంటూ తమ భర్తలు చనిపోయారని, అందువల్ల తమ కుటుంబాలు చాలా ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ కలెక్టర్ల కాన్ఫరెన్స్లో ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లి, పెన్షన్ తీసుకుంటూ భర్తలు చనిపోయిన వారికి పెన్షన్లు మంజూరు చేయాలని కోరారు. దీనిపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి, అలాంటి వారికి పెన్షన్ మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ మేరకు జిల్లాలో 3502 మందికి వితంతు పెన్షన్ లు మంజూరు అయ్యాయి. చిన్నటేకూరు గ్రామంలో కురువ అంజనమ్మ, బోయ లక్ష్మీలతో పాటు, మరో పదకొండు మంది వితంతువులకు కూడా కొత్తగా పెన్షన్లు మంజూరయ్యాయి. ఈ మేరకు కురువ అంజనమ్మ, బోయ లక్ష్మీదేవి



లకు శుక్రవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో కలెక్టర్ పెన్షన్ మంజూరు పత్రం, పెన్షన్ మొత్తాలను అంద చేశారు. కార్యక్రమంలో డీఆర్ డీఏ పీడీ రమణారెడ్డి, కల్లూరు స్పెషల్ ఆఫీసర్ వేణుగోపాల్, కల్లూరు ఎంపీడీవో నాగ శేషాచల రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ పెన్షన్ అందజేస్తాం

మనగళం, పత్తికొండ : అర్హులందరికీ పింఛన్లు అందజేస్తామని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, పత్తికొండ ఎమ్మెల్యే కె.ఈ.శ్యామ్ కుమార్ తెలిపారు. శుక్రవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో భాగంగా పత్తికొండ మండలం దూదేకొండ గ్రామంలో గౌరమ్మ, రామాంజినమ్మ, షేకమ్మ, సంజమ్మ, రంగమ్మ, మద్దిలేటమ్మ లకు వితంతువు పెన్షన్ లను వారి ఇంటి వద్దకే వెళ్లి కలెక్టర్, పత్తికొండ ఎమ్మెల్యే అందజేశారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద జిల్లాలో 3 వేల 502 మందికి వితంతువు లకు కొత్తగా పెన్షన్ లు మంజూరు అయ్యాయని, ఇందు కోసం పెన్షన్ మొత్తం రూ.1.40 కోట్లు పంపిణీ చేయడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. మెనూ ప్రకారం రుచికరమైన భోజనం అందించాలి: పాఠశాలల్లో విద్యార్థులకు మెనూ ప్రకారం రుచికరమైన భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పత్తికొండ మండలం దూదేకొండ గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ హై స్కూల్ ను జిల్లా కలెక్టర్, పత్తికొండ ఎమ్మెల్యే తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులకు పాఠ్యాంశాల బోధన, మధ్యాహ్న భోజనం, పుస్తకాల పంపిణీ గురించి ఆరా తీశారు. 6వ తరగతి విద్యార్థులతో ముచ్చటిస్తూ ప్రతి రోజు మీకు మెనూ ప్రకారంగా భోజనం పెడుతున్నారా? మీరందరూ ప్రతి రోజు ఇక్కడే భోజనం చేస్తున్నారా? భోజనం రుచిగా ఉందా? యూనిఫాం లు, నోట్ బుక్స్, టెక్ట్స్ బుక్స్, షూస్ ఇచ్చారా? టీచర్లు పాఠాలు ఏ విధంగా చెబుతున్నారు? అని కలెక్టర్ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పత్తికొండ ఆర్డీఓ భరత్ నాయక్, డీఆర్డీఏ పీడీ రమణారెడ్డి, తహసీల్దార్ హుస్సేన్ సాహెబ్, ఎంపీడీఓ కవిత తదితరులు పాల్గొన్నారు.


# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి



– జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

మనగళం, కర్నూలు సిటీ : ఆస్పత్రుల్లో వైద్యులు రోగులకు అందుబాటులో ఉండి వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఆదేశించారు. శుక్రవారం పత్తికొండ మండలంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, పత్తికొండ ఎమ్మెల్యే కే.ఈ.శ్యామ్ బాబు సందర్శించారు. ఆస్పత్రిలో అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ కింద సర్జరీలు జరుగుతున్నాయా ? అని కలెక్టర్ సంబంధిత సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.. ఫార్మసీ లో ఉన్న మెడిసిన్స్ ను పరిశీలిస్తూ గడువు తేదీ చెక్ చేసుకొని ఇవ్వాలన్నారు. ఈ మధ్య స్పెషల్ గా చికెన్ గునియా, మలేరియా వంటి సీజనల్ వ్యాధులు కేసులు ఏమైనా వచ్చాయా అని కలెక్టర్ వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రతి రోజు ల్యాబ్ లో ఎన్ని పరీక్షలు జరుగుతుంటాయని ఆరా తీశారు. అక్కడే ఉన్న స్కూల్ విద్యార్థి మౌనిక తండ్రితో కలెక్టర్ మాట్లాడుతూ పాప కి ఏమైంది అని అడిగి తెలుసుకున్నారు. సరైన ట్రీట్మెంట్ తీసుకుని వెళ్లాలని కలెక్టర్ సూచించారు. జనరల్ వార్డు ను పరిశీలిస్తూ అక్కడే ఉన్న వైద్య సిబ్బందితో మాట్లాడారు. ఏ ఏ కేసుల ద్వారా పేషెంట్ లు అడ్మిట్ అయ్యారు?? అని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా పేషెంట్ లతో కలెక్టర్ మాట్లాడి ట్రీట్మెంట్ ఏ విధంగా ఇస్తున్నారు?? ఏమైనా సమస్యలు ఉన్నాయా?? అని అడిగి తెలుసుకున్నారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులను ఆదేశించారు. కార్యక్రమంలో పత్తికొండ ఆర్డీఓ భరత్ నాయక్, తహసీల్దార్ హుస్సేన్ సాహెబ్, ఎంపీడీఓ కవిత, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక అలంకరణలో వాసవి మాత..



మన గళం అవుకు : నంద్యాల జిల్లా అవుకు పట్టణంలో ఆర్యవైశ్యుల ఇలవేల్పు అయినా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిని శ్రావణమాసం రెండవ శుక్రవారం సందర్భంగా వాసవి మాత నీ గాజులతో ప్రత్యేకంగా అలంకరించారు. ఈ సందర్భంగా అవుకు ఆర్యవైశ్య మహిళా సంఘం అధ్యక్షురాలు జూటూరు రాజ్యలక్ష్మి మాట్లాడుతూ శ్రావణమాసం కావడం తో గాజులతో అమ్మవారిని అలంకరింపజేశాం. శ్రావణ శుక్రవారం సందర్భంగా అమ్మవారికి వేకువ జామున అభిషేకం ,అర్చన , తదితర పూజ కార్యక్రమలు అమ్మవారికి నిర్వహించాం. గాజులతో అలంకరించిన వాసవి మాతను దర్శించుకోవడానికి ఆర్యవైశ్య సంఘం సభ్యులు,ఆర్యవైశ్య యువజన సంఘం సభ్యులు, ఆర్యవైశ్య మహిళా సంఘం సభ్యులు , గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో దేవాలయం వద్దకు చేరుకొని అమ్మవారిని దర్శించుకుని వారి వారి కోరికలను కోరుకోవడం జరిగింది.

## ఉపాధి హామీ మృతి నివాళులర్పించిన డోన్ ఉపాధి హామీ సిబ్బంది



మన గళండోన్ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో జేఈగా విధులు నిర్వహిస్తున్నటువంటి సంజీవ రాయుడు (55)అనారోగ్య కారణాల రీత్యా ఈరోజు మృతి చెందడం జరిగింది. ఈయనకు భార్య కొడుకు కూతురు కలరు. ఇది తెలుసుకున్న ఇన్చార్జి ఎంపీడీవో ఫక్రుద్దీన్ సాహెబ్, ఏపీవో సుకూర్, క్లస్టర్ టెక్నికల్ అసిస్టెంట్ సాదిక్, టి ఏ లు, ఫీల్డ్ అసిస్టెంట్లు కలిసి పార్థివ దేహం పై పూలమాలవేసిసంతాపం వ్యక్తం చేశారు. వీరి కుటుంబానికి దహన సంస్కారాల కోసం 15 వేల రూపాయలు ఇవ్వడం జరిగింది. ప్రభుత్వం తరపున వచ్చే 500000 కుటుంబానికి ఇవ్వబడును అధికారులు తెలిపారు .ఈయన గత నాలుగు సంవత్సరాలు ప్యాపిలి మండలంలో పనిచేశారు. అక్కడి నుంచి బదిలీపై డోన్ కి వచ్చారు.

## 105 కొత్త స్పౌజ్ పింఛన్లు పంపిణీ.. ఎండిఓ



మన గళం అవుకు : అవుకు మండలం లో ఆగస్టు నెలలో కొత్తగా 105 స్పౌజ్ పింఛన్లు మంజూరైనట్లు ఎండిఓ శ్రీనివాసులు శుక్రవారం తెలిపారు. మంజూరైన పింఛన్లు ఆగస్టు ఒకటో తారీఖున లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది అన్నారు. 105 స్పౌజ్ పింఛన్లు గాను నాలుగు లక్షల ఇరవై వేల రూపాయలు పంపిణీ చేసినట్లు తెలిపారు.

## పేద విద్యార్థులకు దాతల సహకారం అవసరం

**– మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి.**



మనగళం, నందికొట్కూరు : విద్య వ్యాపారంగా మారిన ఈ రోజుల్లో నూటికి 95 శాతం నిరుపేద విద్యార్థులు మాత్రమే ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్నారని, అలాంటి నిరుపేద విద్యార్థులకు దాతల సహకారం ఎంతో అవసరమని టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి అన్నారు. శుక్రవారం నంద్యాల జిల్లా నందికొట్కూరు పట్టణంలోని బైరెడ్డి రాజశేఖరరెడ్డి నగర్ లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో వి.చెంచు రెడ్డి జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన భోజనశాలను బైరెడ్డి రాజశేఖరరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు బైరెడ్డి స్వయనా భోజనం వడ్డించారు. అనంతరం బైరెడ్డి మాట్లాడతూ దాతల సహకారంతో తల్లితండ్రుల జ్ఞాపకార్థం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల కోసం భోజనశాల ఏర్పాటు చేయడం సంతోష కరమన్నారు. మన రాష్ట్రంలో పేద విద్యార్థుల కోసం ఎంతో ప్రతిష్టాత్మకంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ల ప్రత్యేక శ్రద్ధ వల్ల డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం అమలు చేస్తున్నారని గుర్తు చేశారు. విద్యార్థుల కోసం ప్రతి ప్రభుత్వ పాఠశాలలో దాతల సహకారంతో ఇలాంటి భోజనశాల ఏర్పాటు చేస్తే పరిశుభ్రమైన వాతావరణంలో విద్యార్థులు భోజనం చేసి ఆరోగ్యవంతంగా ఉంటూ మంచి చదువులు చదువుకునేందుకు దోహధపడుతుందన్నారు. కార్యక్రమంలో దాతలు ప్రభాకర్ రెడ్డి, నందికొట్కూరు మున్సిపల్ చైర్మన్ డి. సుధాకర్ రెడ్డి, కౌన్సిలర్ చాంద్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## సబ్సిడీపై రైతులకు డ్రోన్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే కోట్ల





మనగళం,బేతంచెర్ల : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి తెలిపారు. ఈ రోజు శుక్రవారం బేతంచెర్ల మండలం లోని గూటుపల్లె గ్రామంలో ప్రభుత్వం 80 శాతం సబ్సిడీతో రైతులకు రూ.10 లక్షల విలువైన డ్రోన్ ను పంపిణీ చేసింది. వ్యవసాయ శాఖ ఏడీ సునీత మరియు బేతంచర్ల ఏఓ విజయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో డ్రోన్ ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. డ్రోన్ పని తీరును సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కొంతసేపు స్వయంగా డ్రోన్ను ఆపరేట్ చేశారు. కొత్త టెక్నాలజీని, ప్రభుత్వ ప్రోత్సాహాన్ని రైతులు ఉపయోగించుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.

## గోరివిమానిపల్లిలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ

మనగళం, కొలిమిగుండ్ల : కొలిమిగుండ్ల మండలంలోని గోరివిమానిపల్లి గ్రామంలో శుక్రవారం రోడ్ల భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆదేశాల మేరకు టీడీపీ నాయకులు పులి జయ ప్రకాష్ రెడ్డి సొంత నిధులు ప్రతి ఒకఒకరికి 500 రూపాయిలు అదనంగా ఇవ్వడం జరిగింది. అదేవిధంగా సచివాలయ సిబంది చేతులు మీదుగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కూటమి ప్రభుత్వంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను 3000 నుండి 4000 వరకు ఒకేసారి 1000 రూపాయలు పెంచిన ఘనత ఒక్క ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే దక్కిందని టీడీపీ నాయకులు పులి జయప్రకాశ్ రెడ్డి అన్నారు. పింఛన్ పంపిణి కార్యక్రమం లో పులి సుదర్శనరెడ్డి, సచివాలయం సిబంది తదితరులు పాల్గొన్నారు.



## మరో కుటుంబాన్ని దత్తత తీసుకున్న జిల్లా కలెక్టర్

**– గతంలోనూ 29 కుటుంబాలకు అండగా నిలిచిన రాజకుమారి గణియా**





మనగళం, నంద్యాల: నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మరోమారు పేదలపై ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కుంటున్న మరోపేద కుటుంబాన్ని దత్తత తీసుకుంటున్నట్లు ప్రకటించారు. శుక్రవారం నంద్యాల పట్టణంలోని 15 వ వార్డుకు చెందిన గోపాల్ నగర్ లో జిల్లా కలెక్టర్ ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లను మున్సిపల్ కమిషనర్ బీ శేషన్నతో కలిసి పంపిణీ చేశారు. ఈ నేపథ్యంలో వార్డులో నివాసముంటున్న 75 సంవత్సరాల మహిళకు కలెక్టర్ రూ. 4 అందజేశారు. అదేవిధంగా తులసమ్మ ఇంటిని కలెక్టర్ సందర్శించారు. తులసమ్మ కుటుంబ పేదపరిస్థితిని చూసి చలించిపోయిన జిల్లా కలెక్టర్ దత్తత తీసుకుంటున్నట్లు ప్రకటించారు. గతంలోనూ చెంచుగూడెంలోని నెమలికుంటలో జిల్లా కలెక్టర్ 29 బంగారు కుటుంబాలను దత్తత తీసుకున్న విషయం తెలిసిందే. నేడు గోపాల్ నగర్ లోని తులసమ్మ కుటుంబాన్ని దత్తత తీసుకొని మొత్తం 30 బంగారుకుటుంబాలకు అండగా నిలిచారు. తాను దత్తత తీసుకున్న కుంటుంబాలకు అండగా ఉంటానని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా తెలిపారు. ఆయా కుటుంబాల జీవనోపాధి, విద్య, ఆరోగ్యం తదితర విషయాలు మెరుగు పరిచేందుకు చేయూతనిస్తానని చెప్పారు.

పేదల బతుకుల్లో వెలుగులు నింపేలా పీ4 పథకం : రాష్ట్ర ప్రభుత్వం పేదల బతుకుల్లో వెలుగులు నింపేలా పీ4 విధానాన్ని అమలు చేస్తోందని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పేర్కొన్నారు. పీ4 స్ఫూర్తిని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి పేదలు, ధనికుల మధ్య అంతరాలు తగ్గించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఉన్నతులు బంగారు కుటుంబాలను దత్తత తీసుకుని అండగా నిలువాలని ఈ సందర్భంగా కలెక్టర్ పిలుపునిచ్చారు.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిద్దాం

**– జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



మనగళం, నంద్యాల: ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ఈనెల 15న స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ అధికారులతో సమీక్షి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలందరిలో దేశభక్తి భావాలు పెంపొందించేలా స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లను చేయాలన్నారు. కళాశాల మైదానాన్ని ఆకర్షణీయమైన రీతిలో తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకోవాలని ఆర్ అండ్ బి, ఉద్యాన శాఖ అధికారులను ఆదేశించారు. జాతీయ పతాక ఆవిష్కరణ, సాయుధ దళాల మార్చ్ ఫాస్ట్, వేదిక, బ్యాక్ డ్రాప్, విఐపి సీటింగ్ తదితర ఏర్పాట్లపై ప్రత్యేక చొరవ చూపాలని ఆర్డీఓ, పోలీసు అధికారులను ఆదేశించారు. ఆర్డీవో మున్సిపల్ కమిషనర్లు సమన్వయంతో పట్టణంలో బ్యూటిఫికేషన్ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. వ్యవసాయం, డిఆర్డిఏ, హౌసింగ్, వైద్యం, డ్వామా, వ్యవసాయ అనుబంధ రంగాలు, సంక్షేమం తదితర అన్ని సంక్షేమ శాఖలు అభివృద్ధి కార్యక్రమాలపై ఏర్పాటు చేసే శకటాల ప్రదర్శనలో అత్యంత జాగ్రత్తలు తీసుకుంటూ ఆకర్షణీయంగా అందరినీ ఆకట్టుకునేలా ఉండాలన్నారు. జిల్లా అభివృద్ధిపై సందేశ బుక్లెట్ను సిద్ధం చేయాలన్నారు. స్వాతంత్ర్య సమరయోధులకు, జిల్లా ప్రజాప్రతినిధులకు, అధికారులకు వేర్వేరుగా సీటింగ్ ఏర్పాట్లు చేయాలని ఆర్డీఓను సూచించారు. ఆహ్వాన పత్రికలను ప్రోటోకాల్ ప్రకారం ప్రజా ప్రతినిధులకు ప్రతి ఒక్కరికి రెండు రోజులు ముందుగానే పంపేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంసాపత్రాల జారీకి జాబితాను సిద్ధం చేయాలని డిఆర్ఓ ను ఆదేశించారు.

## సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన బైరెడ్డి



మనగళం, నందికొట్కూరు : గత వైసీపీ పాలనలో చేసిన ఆర్థిక దోపిడీ వల్ల రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి ఇబ్బందిగా ఉన్నా పేద రోగులకు ఎలాంటి అసౌకర్యం కలుగవద్దని సీఎం నారా చంద్రబాబు నాయుడు సీఎం రిలీఫ్ ఫండ్ ను వెంటనే విడుదల చేసి ఆదుకుంటున్నారని టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి అన్నారు. నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి సహకారంతో మంజూరు అయిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బైరెడ్డి రాజశేఖరరెడ్డి శుక్రవారం బాధితులకు పంపిణీ చేశారు. నంద్యాల జిల్లాలోని కొలిమిగుండ్ల కు చెందిన దూదేకుల ఉసేనమ్మకు రూ. 1,42,136 లక్షలు, కృష్ణగిరి మండలం చిట్యాల గ్రామానికి చెందిన లక్కసాగరం జయలక్ష్మికి రూ 20,000 వేలు, చాగలమర్రికి చెందిన జెట్టి యశ్వంత్ రెడ్డికి రూ. 52,065వేలు, నందికొట్కూరు మండలం 10.బొల్లవరం గ్రామానికి చెందిన వి. లక్ష్మీదేవమ్మ రూ. 65,000 వేలు, ఉయ్యాలవాడ గ్రామానికి చెందిన రామసుబ్బారెడ్డికి రూ. 64,167వేలు చొప్పున మంజూరైన సీఎం సహాయ నిధి చెక్కులను బాధితులకు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి అందజేశారు.

## సాంస్కృతిక కార్యక్రమాలు

మనగళం శ్రీశైలం : దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా) ఈరోజు (31.07.2025) శ్రీ ఎన్. వరలక్ష్మి కల్యాణి, తెనాలి వారిచే భక్తిరంజని కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ భక్తిరంజని కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో శరణు గజముఖ, శ్రీశైల శివమయం, లింగాష్టకం, బిల్వాష్టకం, శివతాండవస్తోత్రం, కాలభైరవాష్టకం మరియు పలు శివకీర్తనలను నేరేళ్ళ వరలక్ష్మీ కల్యాణి, నాగమణి, అనురాధ తదితరులు ఆలాపించనున్నారు. రెండవ కార్యక్రమములో భాగంగా శ్రీ మీనాక్షీ నృత్యాలయ ఆర్ట్స్ అకాడమీ, నెల్లూరు వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో వినాయకస్తుతి, శివతాండవస్తోత్రం, నమశ్శివాయ, అయిగిరినందిని, దేవిస్తుతి, అర్థనారీశ్వరస్తోత్రం తదితర గీతాలకు మీనాక్షి, వసుధర, శ్రావ్య, వైష్ణవి, అఖిల, నిత్య, లక్ష్మీలాస్య తదితరులు నృత్య ప్రదర్శన చేయనున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీ స్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.



# తాగునీటి సమస్య లేకుండా చేస్తాం

- పందికోన రిజర్వాయర్ పెండింగ్ పనులు పూర్తి చేయిస్తాం
- రూ.210 కోట్లకు ప్రతిపాదనలను పంపాం
- జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



మనగళం, కర్నూలు : పందికోన రిజర్వాయర్ కు సంబంధించి పెండింగ్ పనులు చేపట్టేందుకు రూ.210 కోట్లతో ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపామని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. శుక్రవారం పత్తికొండ మండలం దూదేకొండ సమీపంలో ఉన్న పందికోన రిజర్వాయర్ ను జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, పత్తికొండ ఎమ్మెల్యే కే.ఈ. శ్యామ్ బాబు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పందికోన రిజర్వాయర్ పెండింగ్ పనులు పూర్తి అయితే అదనంగా 40 వేల ఎకరాల భూమికి సాగునీరు అందించగలుగుతామన్నారు. అదే విధంగా చుట్టుపక్కల గ్రామాల్లో తాగునీటి సమస్యను కూడా తీర్చవచ్చునని తెలిపారు. ఈ అంశాన్ని సీఎం దృష్టికి తీసుకొని వెళ్ళామని కలెక్టర్ తెలిపారు.. జిల్లాలో నిలిచిపోయిన ఆర్డీఎస్, వేదవతి ప్రాజెక్టు పనులను కొనసాగించాలని రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేసిందని తెలిపారు. జిల్లాలో హెచ్ఎన్ఎస్ఎస్ కెనాల్ వెడల్పు పనులు పూర్తి చేశామని, గతంలో 2,100 క్యూసెక్కుల నీటి సామర్థ్యం ఉన్న కాలువను 3,500 క్యూసెక్కులు నీటి సామర్థ్యం పెంచేలా వెడల్పు చేయడం జరిగిందని తెలిపారు. హంద్రీ నీవా నీటితో జిల్లాలోని చెరువులను పూర్తి స్థాయిలో నింపి, తాగునీరు సమస్య రాకుండా చేశామన్నారు. అన్ని చెరువులను నీటి తో నింపి తాగునీటి సమస్య లేకుండా చేస్తామని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో పత్తికొండ ఆర్డీఓ భరత్ నాయక్, హెచ్ఎన్ఎస్ఎస్ ఎస్ఈ పాండురంగయ్య, ఈఈ గుణకర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, ఎన్.ప్రసాద్ రావు, తహసీల్దార్ హుస్సేన్ సాహెబ్, ఎంపీడీఓ కవిత, డీఈఈ, ఏఈ లు తదితరులు పాల్గొన్నారు.

# యువత స్వయం ఉపాధిపై దృష్టి సారించాలి

మనగళం, కౌతాళం : యువత స్వయం ఉపాధిపై దృష్టి సారించాలని, నలుగురికి ఉపాధి కల్పించాలని బీజేపీ కర్నూలు జిల్లా అధ్యక్షులు అక్కమ్మ తోట రామకృష్ణ పిలుపునిచ్చారు. మండల కేంద్రం కౌతాళంలో శుక్రవారం శంకబేరి రాజు నూతనంగా ఏర్పాటు చేసిన కంప్యూటర్ సెంటర్ ప్రారంభోత్సవానికి బీజేపీ కర్నూలు జిల్లా అధ్యక్షుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రిబ్బన్ కటింగ్ చేసి కంప్యూటర్ ఇన్ స్టిట్యూట్ ను ఆయన ప్రారంభించారు. ఇన్ స్టిట్యూట్ ఏర్పాటు చేసిన శంకబేరి రాజు అక్కమ్మ తోట రామకృష్ణ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ఉపాధి కల్పనకు బీజేపీ ప్రభుత్వం పెద్దపీట వేసిందని గుర్తు చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కల్పిస్తున్న ఉపాధి అవకాశాలను యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం అక్కమ్మ తోట రామకృష్ణను సన్మానించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు విజయ్, రమేష్, లింగన్న, దుర్గ, టీడీపీ నాయకులు రాజబాబు, జనసేన నాయకులు చిన్న, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.






# ఊయల సేవ



మనగళం శ్రీశైలం : లోకకల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు (01.08.2025) సాయంత్రం శ్రీస్వామిఅమ్మవార్లకు ఊయల సేవను నిర్వహించనున్నది. ప్రతి శుక్రవారం రోజు మరియు పౌర్ణమి, మూలానక్షత్రం రోజులలో ఈ ఊయలసేవ జరిపించబడుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠిస్తారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించబడుతుంది. అనంతరం ఊయలలో వేంచేబు చేయించిన శ్రీస్వామిఅమ్మవార్లకు శాస్త్రోక్తంగా షోడశోపచార పూజ జరిపించబడుతుంది. తరువాత చివరగా ఊయలసేవ నిర్వహించబడుతుంది. ఊయల సేవను పురస్కరించుకుని శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషంగా పుష్పాలంకరణ, పుష్పార్చనలు జరిపించబడుతాయి.. పుష్పాలంకరణకు గాను పలుపుష్పాలు వినియోగించడం జరుగుతుంది.

# తల్లిపాల ప్రాముఖ్యతను వివరించండి

మనగళం, కర్నూలు సిటీ : తల్లిపాల ప్రాముఖ్యతను వివరించాలని, ఆ సంస్కృతిని ప్రోత్సహించాలని ఆసుపత్రి సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు సూచించారు. కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల గైనిక్ విభాగంలో తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకుని నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తల్లిపాలలో శిశువుకు మరియు తల్లికి కలిగే ప్రయోజనాలు అవశ్యకత గురించి వివరించారు. కేఎంసీ ప్రిన్సిపాల్, డా. చిట్టి నరసమ్మ మాట్లాడుతూ బిడ్డపుట్టిన మొదటి గంటలోనే తల్లిపాలు ఇవ్వాలని సూచించారు. తల్లిపాలు పిల్లలకు కనీసం రెండేళ్లు, వీలైతే అంతకుమించి ఇవ్వాలని, దీంతో పిల్లలు ఆరోగ్యవంతంగా ఉంటారని అన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటెండెంట్ డా.శ్రీరాములు, ఇన్చార్జ్ సీఎస్ఆర్ఎంఓ డా.వెంకటరమణ, గైనిక్ డిపార్ట్మెంట్ హెచ్ ఓ డి డా.సావిత్రి, గైనిక్ విభాగపు ప్రొఫెసర్ డా.వరలక్ష్మి, అసోసియేట్ ప్రొఫెసర్ డా.సుధారాణి, అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.వెంకటనారాయణ, డా.సోమ శిల్ప, డా.రేవతి, డా.మల్లిక, డా.సుగుణ, అసోసియేట్ ప్రొఫెసర్ డా.శివబాల, అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




# కోడుమూరులో కొనసాగిస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల రిలే నిరాహార దీక్షలు




మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు పట్టణంలో స్థానిక మేజర్ గ్రామపంచాయతీ కార్మికుల నిరాహార దీక్షలు రెండవ రోజు జరిగాయి. రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పట్టించుకోవాలని వారి జీతాలు పెంచాలని రెండు రోజుల నుండి రిలే నిరాహార దీక్షలు చేస్తున్న సంగతి తెలిసిందే. ప్రభుత్వ అధికారులు స్పందించి జీతాలు పెంచాలని కోరుతూ దీక్ష శిబిరానికి సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కే రాజు. సిపిఐ మండల కార్యదర్శి బి రాజు, సిపిఐ పట్టణ కార్యదర్శి శేషు యాదవ్, ఏఐటియుసి మండల కార్యదర్శి చిన్న రాముడు చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మాధవ స్వామి చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు లక్ష్మన్న గ్రామపంచాయతీ కార్మికులకు సంఘీభావం తెలిపి వారి సమస్యల పరిష్కారం కోసం ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇవ్వడం జరిగింది నాయకులు మాట్లాడుతూ జిల్లా పంచాయతీరాజ్ అధికారి జోక్యం చేసుకుని కార్మికుల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేయాలని వెంటనే వారి డిమాండ్లపై తగిన న్యాయం చేసి కార్మికుల నాదుకోవాలని వారన్నారు కోడుమూరులో 50 వేల జనాభా ఉన్నది కార్మికులు ఒకరోజు పని చేయకపోతే గ్రామం దిబ్బల మయంగా మారుతుంది ప్రస్తుతం ఉన్నటువంటి నిధులను జిల్లా అధికారి పాలకవర్గంతో చర్చలు జరిపి తగిన న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పెద్ద మద్దిలేటి మధుబాబు వెంకటేష్ పెద్ద శివ చిన్న మద్దిలేటి మహేష్ చిన్న లక్ష్మీదేవి కుటుంబం లక్ష్మీదేవి దీక్షలో కూర్చున్నారు. సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు గఫూర్ మియా, వీరన్న తదితరులు పాల్గొన్నారు

# అంకాళమ్మ వారికి విశేష పూజలు




మనగళం శ్రీశైలం : లోకకల్యాణం కోసం శ్రీశైలక్షేత్ర గ్రామదేవత అయిన శ్రీ అంకాళమ్మవారికి ఈ రోజు (01.08.2025) ఉదయం అభిషేకం, విశేష పూజలను నిర్వహించడం జరిగింది. ప్రతీ శుక్రవారం రోజున శ్రీఅంకాళమ్మవారికి దేవస్థానం సేవగా (సర్కారి సేవగా) ఈ విశేషపూజ జరిపించబడుతోంది. ఇందులో భాగంగా శ్రీఅంకాళమ్మవారికి అభిషేకం, విశేషఅర్చనలు, పుష్పాలంకరణ, కుంకుమార్చనలు జరిపించబడ్డాయి. కాగా శ్రీశైల క్షేత్రానికి గ్రామదేవతగా చెప్పబడుతున్న అంకాళమ్మ ఆలయం, ప్రధాన ఆలయానికి ఎదురుగాగల రహదారికి చివరలో కుడివైపున ఉత్తరముఖంగా ఉంది.ప్రకృతి శక్తుల యొక్క కళలే గ్రామ దేవతలని దేవీభాగవతంలో చెప్పబడింది. కాగా ఈ ప్రకృతి అంతా ఆదిపరాశక్తి స్వరూపమేనని మన ఆర్షవాఙ్మయం చెబుతోంది. చతుర్భుజాలను కలిగిన ఈ దేవి నాలుగు చేతులలో కుడివైపున క్రింది నుండి పైకి వరుసగా కత్తి, సర్పంలో చుట్టబడిన డమరుకం ఉండగా, ఎడమవైపున పానపాత్ర, త్రిశూలం ఉన్నాయి. కిరీట మకుటం గల ఈ దేవి వస్త్రాలంకురాలై కర్ణాభరణాలను, కంఠాభరణాలను కలిగి ఉంటుంది. కాగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతిపూజ జరిపించబడింది. ఆ తరువాత లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. అనంతరం పంచామృతాభిషేకం, హరిద్రోదకం, కుంకుమోదకం, గంధోదకం, పుష్పోదకం, జలముతో విశేష అభిషేకం అర్చనలు నిర్వహించబడ్డాయి.

# సాంస్కృతిక కార్యక్రమాలు

మనగళం శ్రీశైలం : దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా) ఈరోజు (30.07.2025) శ్రీ పి. రవిప్రసాద్ రాజు, కర్నూలు వారిచే 'భక్తమార్కండేయ' హరికథాగానం నిర్వహించబడుతోంది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ హరికథాగానం కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమానికి తబల సహకారాన్ని శ్రీ వెంకటేష్, హార్మోనియం సహకారాన్ని పి. జగదీష్ అందిస్తున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ 560 పరిరక్షణలో భాగంగా నిర్వహించబడుతున్నాయి. నిత్యకళారాధన కార్యక్రమాలు

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

- శ్రావణ మాసం సేల్ అంటూ సైబర్ నేరాలు
- జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్



మనగళం, కర్నూలు క్రైం : శ్రావణ మాసం సేల్ పేరుతో సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారని, జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ శుక్రవారం తెలిపారు. ఆకర్షణీయమైన ఆఫర్లు, డిస్కౌంట్ల పేరుతో వచ్చే సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా ఉండాలంటే, తెలియని లింక్‌లను క్లిక్ చేయకూడదని సూచించారు. ప్రత్యేక ఆఫర్లు, డిస్కౌంట్ల పేరుతో వచ్చే అపరిచిత లింక్‌లను క్లిక్ చేయకూడదు. ఇలాంటి లింక్‌ల ద్వారా మీ వ్యక్తిగత సమాచారం తస్కరించే అవకాశం ఉంది. అనుమానాస్పద కాల్స్, మెసేజ్‌లను పట్టించుకోకూడదన్నారు. తెలియని వ్యక్తుల నుండి వచ్చే కాల్స్ లేదా మెసేజ్‌లలో బ్యాంక్ వివరాలు, ఓటీపీలు వంటి వ్యక్తిగత సమాచారం కోరితే, వాటిని పట్టించుకోకూడదు. అధికారిక వెబ్‌సైట్‌లను మాత్రమే సంప్రదించాలన్నారు. ఏదైనా కొనుగోలు చేసే ముందు, ఆఫర్ నిజమైనదేనా అని ఖచ్చితంగా ధృవీకరించుకోవాలని చెప్పారు. మీ పాస్‌వర్డ్‌లను ఎప్పటికప్పుడు మార్చుకుంటూ, సురక్షితంగా ఉంచుకోవాలన్నారు. ఒకవేళ మీరు సైబర్ మోసానికి గురైతే, వెంటనే సైబర్ క్రైమ్ 1930 హెల్ప్ లైన్ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు.

# బాలల హక్కుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత




మనగళం, కర్నూలు సిటీ : బాలల హక్కుల పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ మెంబర్ పద్మావతి తెలిపారు. కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాల్లో బాలల సమస్యలు, విద్యాహక్కు చట్టం 2009 , బాలల న్యాయ చట్టం 2015, ఫోక్సో చట్టం 2012, బాలల హక్కుల చట్టంపై జిల్లా స్థాయి, మండల స్థాయి విద్యాశాఖ అధికారులు, ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి, స్త్రీ సంక్షేమ శాఖ, పోలీస్ శాఖ అధికారులతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మావతి మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ, ప్రైవేట్ స్కూళ్లలో ప్రహరీ క్లబ్బులు, చిల్డ్రన్స్ కమిటీలు, కంప్లైంట్ బాక్స్ లు, ఈగల్ క్లబ్స్, ఆంటీ ర్యాగింగ్ కమిటీస్, ప్రొటెక్షన్ కమిటీ, యువ, శక్తి కమిటీలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. 1986లో బాలల హక్కుల కోసం 188 దేశాలు సభ్య దేశాలు ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో యుఎన్సీఆర్సీ డిక్లరేషన్ ఆమోదించారన్నారు. అందులో మన భారతదేశం కూడా పిల్లల హక్కులకు భంగం వాటిల్లకుండా , వారి పరిరక్షణ, శ్రేయస్సు , భద్రత రక్షణ , సంరక్షణను కాపాడుతామని యుఎన్సీఆర్సీ డిక్లరేషన్ ఆమోదించడం జరిగిందని గుర్తు చేశారు. ఈ మేరకు మార్గదర్శకాలను అనుసరించి బాలల సంరక్షణ , పరిరక్షణను చూడాలని తెలిపారు. ప్రతి గవర్నమెంటు ,ప్రైవేటు, చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్స్ లో పిల్లలకు హెల్త్ కార్డ్స్ ఇష్యూ చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు సూపరిండెంట్ ఆఫ్ పోలీస్, డీఈవో, స్త్రీ శిశు సంక్షేమ, సాధికారత అధికారిని లీలావతి దేవి, డీసీపీఓ స్వప్న ప్రియదర్శిని, సోషల్ వెల్ఫేర్ డీడీ చింతామణి , సీడీపీఓలు పాల్గొన్నారు.

# దత్తాత్రేయస్వామివారికి విశేషపూజలు



మనగళం శ్రీశైలం : లోకకల్యాణంకోసం దేవస్థానం ఈ రోజు (31.07.2025) ఆలయప్రాంగణంలోని త్రిఫలవృక్షం క్రింద నెలకొని ఉన్న శ్రీ దత్తాత్రేయస్వామివారికి విశేషపూజలను నిర్వహించింది. ప్రతి గురువారం దేవస్థానసేవగా (సర్కారీసేవగా) ఈ కైంకర్యం జరిపించబడుతోంది. ఈ పూజాకార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతిపూజను జరిపించబడింది. ఆ తరువాత దత్తాత్రేయస్వామివారికి పంచామృతాభిషేకం, విశేషపూజలు నిర్వహించబడ్డాయి లోకోద్ధరణకోసమై బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు ఒకే స్వరూపములో దత్తాత్రేయునిగా అవతరించారు. అందుకే త్రిమూర్తి స్వరూపునిగా దత్తాత్రేయుడు ప్రసిద్ధుడు. కాగా శ్రీశైలక్షేత్రానికి దత్తాత్రేయుల వారికి ఎంతో దగ్గర సంబంధం ఉంది. ఆలయ ప్రాంగణంలోని త్రిఫలవృక్షం క్రింద దత్తాత్రేయులవారు తపస్సు చేశారని ప్రతీతి. అందుకే ఈ వృక్షానికి దత్తాత్రేయ వృక్షమని పేరు. కాగా దత్తాత్రేయస్వామివారు కలియుగంలో గోదావరితీరాన పిఠాపురంలో శ్రీపాదవల్లభునిగా జన్మించారు. వీరు ఒకసారి శ్రీశైలక్షేత్రంలోనే చాతుర్మాస్య వ్రతాన్ని ఆచరించినట్లుగా గురుచరిత్రలో చెప్పబడింది. కాగా శ్రీపాదవల్లభుడు తమ శిష్యులకు ఆయా తీర్థక్షేత్రాల మహిమావిశేషాలను పేర్కొనే సందర్భంలో కూడా శ్రీశైలాన్ని పలుసార్లు ప్రస్తావించారు. శ్రీపాదవల్లభుల జన్మ తరువాత మహారాష్ట్రలోని కరంజినగరములో నృసింహసరస్వతి స్వామిగా దత్తాత్రేయస్వామివారు జన్మించారు. వీరు ఒకసారి మహాశివరాత్రి రోజున శ్రీశైలమల్లికార్జునుని సేవించినట్లుగా కూడా గురుచరిత్ర చెబుతోంది. నృసింహసరస్వతి వారు తమ అవతార సమాప్తిని శ్రీశైలంలోని పాతాళగంగలోనే చేశారు. కలియుగ ప్రభావం రోజు రోజుకు ఎక్కువకావడముతో, నృసింహసరస్వతీస్వామి అదృశ్య రూపములో ఉండి తన భక్తులను రక్షించాలని నిర్ణయించారు. దాంతో భౌతికదేహాన్ని త్యజించేందుకు నలుగురు శిష్యులతో కలిసి శ్రీశైలానికి వచ్చారు. శ్రీశైలంలోని కదళీవనం దగ్గర తమ శిష్యులు చూస్తుండగానే నృసింహసరస్వతిస్వామివారు అరటి ఆకులతో చేసిన ఒక ఆసనంపై కూర్చొని, కృష్ణానదిలో ప్రవేశించి, కొంతదూరం ఆ అరటిఆకులపైనే పయనిస్తూ, అదృశ్యమైనట్లు గురుచరిత్ర చెబుతోంది

# కేఎంసీలో యాంటీ ర్యాగింగ్ కమిటీ ఏర్పాటు

మనగళం, కర్నూలు సిటీ : కర్నూలు మెడికల్ కాలేజీ యందు యాంటీ ర్యాగింగ్ కమిటీ ఏర్పాటు చేసినట్లు అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ కర్నూల్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ కె. చిట్టి నరసమ్మ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. చైర్ పర్సన్ గా ప్రిన్సిపాల్, కన్వీనర్ గా వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సాయి సుధీర్, సభ్యులుగా వైస్ ప్రిన్సిపాల్ సింధియా శుభప్రద, జనరల్ మెడిసిన్ హెచ్.ఓ.డి డాక్టర్ శ్రీరాములు, పథాలజీ హెచ్.ఓ.డి డాక్టర్ బాలీశ్వరి, అనాటమీ ప్రొఫెసర్ వాణిశ్రీ, జనరల్ సర్జరీ ప్రొఫెసర్ డాక్టర్ రామకృష్ణ నాయక్, ఆప్తాలమాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.సలీం బాషా ఉంటారన్నారు. విద్యార్థులకు ఏదైనా ఇబ్బందులు జరిగితే యాంటీ ర్యాగింగ్ కమిటీ సభ్యులకు ఫిర్యాదు చేయాలని, పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు.

